@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
మంగళవారం 13 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# మారనున్న తిరుపతి
# స్వరూపం

- వేల కోట్ల ప్రాజెక్టులకు చంద్రబాబు శంకుస్థాపన
- తిరుపతిలో రూ.3,222 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి శంకుస్థాపన
- టీటీడీ ఉద్యోగుల కోసం 418 ఎకరాల్లో నివాస లేఅవుట్ అభివృద్ధికి ఆమోదం
- భక్తుల సమాచారం కోసం 'వెంకటాద్రి యాప్'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- నగరంలో రూ.242 కోట్లతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణానికి శ్రీకారం



**అమరావతి**

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి అభివృద్ధిలో మరో కీలక అధ్యాయం మొదలైంది. 'తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ' (తుడా) పరిధిలో సుమారు రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శ్రీకారం చుట్టారు. అమరావతి సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆయన ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు రూపొందించిన 'వెంకటాద్రి' యాప్‌ను కూడా సీఎం ఆవిష్కరించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ ఎం. రవిచంద్ర, పాలకమండలి సభ్యులు, తిరుపతి జిల్లా కలెక్టర్, 'తుడా' అధికారులు పాల్గొన్నారు. తిరుమలపై రద్దీని తగ్గించి, భక్తులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. - మిగతా3లో



## ముగిసిన జంతర్ మంతర్ శకం

- చారిత్రక పోరాటాలకు సజీవ సాక్ష్యం
- 1993 జైల్ భరో కార్యక్రమం నుంచి 2026 నీట్ పేపర్ లీకేజీ వివాదాల వరకు ఎన్నో కీలక ప్రజా ఉద్యమాలకు జంతర్ మంతర్ వేదికైంది
- ఇప్పుడు కేంద్ర హోంశాఖ ఆదేశాలతో ప్రస్థానం ముగిసిపోయింది.



## ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

- కేంద్రం కీలక నిర్ణయం..
- ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు!
- కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్ బదిలీ..
- కేరళ గవర్నర్‌గా ఓం ప్రకాశ్ మాథూర్
- కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, సిక్కింలకూ కొత్త నియామకాలు

**న్యూఢిల్లీ**

దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు సంబంధించి గవర్నర్ల నియామకాలు, బదిలీలపై రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పుల్లో భాగంగా ఇప్పటికే గవర్నర్లుగా పనిచేస్తున్న కొందరికి ఇతర రాష్ట్రాల బాధ్యతలు అప్పగించగా, - మిగతా3లో



## బంగాళాఖాతంలో అల్పపీడనం

- దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన
- దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం
- రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం
- అక్టోబర్ 14 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, తమిళనాడులో భారీ వర్షాలు
- రాయలసీమ, కేరళ, కర్ణాటకలోనూ విస్తారంగా వానలు కురిసే సూచన
- ఈశాన్య రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు

## భారత్‌లోకి చొరబడేందుకు యత్నం

- మందుపాతర పేలి లష్కరే కీలక కమాండర్ సహా నలుగురు ఉగ్రవాదులు మృతి!
- కృష్ణ ఘాటీలో మందుపాతరల పేలుడులో నలుగురు ఉగ్రవాదులు మృతి
- మృతుల్లో లష్కరే తోయిబా కమాండర్ మహమ్మద్ ఫైజాన్ ఉన్నట్లు సమాచారం
- పూంఛ్ జిల్లాలో ఎల్‌ఓసీ వెంబడి భద్రత కట్టుదిట్టం
- సత్వాల్-నాకి ప్రాంతంలోనూ పేలుడు కలకలం



## రాజ్యాంగ సంస్థలను దూషించడం దారుణం

- కాంగ్రెస్ ఓ దిశానిర్దేశం లేని పార్టీ
- సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు నిరసన చేపట్టడంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందన
- రాజ్యాంగ సంస్థలను బహిరంగంగా దూషించడం సరికాదు
- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉంది



## విజయవాడ వెస్ట్ బైపాస్‌పై
# ఘోర ప్రమాదం



- నలుగురు సజీవ దహనం!
- ఈవీ కారులో మంటలు చెలరేగి నలుగురి దుర్మరణం..
- మరొకరి పరిస్థితి విషమం
- రోడ్డు రెయిలింగ్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనా..
- ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

**విజయవాడ**

విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎలక్ట్రిక్ వాహనం (ఈవీ)లో మంటలు చెలరేగడంతో నలుగురు సజీవ దహనమయ్యారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. నంబూరులో జరిగిన ఓ ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు సమాచారం. ఒకే కుటుంబానికి చెందినవారు సహా నలుగురు ప్రాణాలు - మిగతా3లో



## కోర్టు పరిశీలనలో ఉన్న అంశాలపై సమావేశం నిర్వహించడం న్యాయ నైతికతకు విరుద్ధం

- కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ లేఖ
- 'సుప్రీంకోర్టుకు ఆ విషయంలో ఎలాంటి అధికారాల్లేవ్'
- "న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడం అనుచితం
- అలాగే, ఆయా అంశాలపై కోర్టుల్లో భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పిటిషన్ దాఖలు చేయాలి

# ఏపీలో స్థానిక
# సమరం

- మేయర్, మున్సిపల్ పీఠాల రిజర్వేషన్లు ఖరారు!
- 17 కార్పొరేషన్లు.. 106 మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ప్రభుత్వం
- మేయర్ స్థానాల్లో బీసీలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీకి ఒకటి.. జనరల్ మహిళలకు 5
- మున్సిపల్ అధ్యక్ష పీఠాల్లో బీసీలకు 36, ఎస్సీలకు 14
- ఎన్నికల షెడ్యూల్‌పై ఉత్కంఠ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి రంగం సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మేయర్, చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ స్థానాలతో పాటు 106 మున్సిపాలిటీల అధ్యక్ష పీఠాలకు రిజర్వేషన్లు ప్రకటించింది. పురపోరుకు సంబంధించి షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఈ కేటాయింపులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. ఏ పట్టణంలో ఏ సామాజిక వర్గానికి అవకాశం దక్కిందనే అంశంపై ఆశావహులు, రాజకీయ పార్టీలు లెక్కలు వేసుకుంటున్నాయి. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. బీసీలకు ఐదు స్థానాలు కేటాయించగా, ఎస్సీలకు రెండు, ఎస్టీకి ఒక స్థానం దక్కింది. జనరల్ మహిళలకు ఐదు స్థానాలు - మిగతా3లో

## ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్

- వైద్య సేవల్లో పారదర్శకత పెంచేందుకు కేంద్రం కీలక నిర్ణయం
- ఆసుపత్రుల్లో చికిత్స చార్జీలను స్పష్టంగా ప్రదర్శించాలని రాష్ట్రాలకు ఆదేశం
- రోగులు ముందే ఖర్చుపై అంచనా వేసుకునేందుకు ఈ నిర్ణయం దోహదం
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఈ నిబంధనలు అమలు చేయాలని సూచన
- విదేశీ రోగులకు అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రదర్శించాలని విజ్ఞప్తి



# ముగిసిన జంతర్ మంతర్ శకం

ఒకప్పుడు ఆకాశంలోని గ్రహాల గమనాన్ని, కాలాన్ని లెక్కించడానికి కట్టిన చరిత్రాత్మక కట్టడం అది. కానీ కాలక్రమేణా ప్రజల బాధలు, సమస్యలను పాలకులకు వినిపించే శక్తిమంతమైన నిరసనల వేదికగా మారిపోయింది. అదే దేశ రాజధానిలోని జంతర్ మంతర్. ప్రభుత్వంపై తమకున్న అసంతృప్తిని లేదా డిమాండ్లను దేశవ్యాప్తంగా చాటిచెప్పాలనుకునే కోట్లాది మంది ప్రజల ఆశల చిరునామా ఇది. గడిచిన కొన్ని దశాబ్దాలుగా భారత ప్రజాస్వామ్య చరిత్రలో జరిగిన ఎన్నో చరిత్రాత్మక నిరసనలకు ఈ ప్రాంగణమే సజీవ సాక్ష్యంగా నిలిచింది.

దేశవ్యాప్తంగా అవినీతికి వ్యతిరేకంగా ఒక విప్లవమే సృష్టించిన అన్నా హజారే నిరాహార దీక్షల నుంచి దేశాన్ని కుదిపేసిన నిర్భయ ఉదంతంపై యావత్ భారతావని గర్జించిన ఆందోళనల వరకు- ఇటీవల నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో విద్యార్థుల ఉద్యమాల వరకు ఎన్నో ప్రజా నిరసనలను, ప్రజాస్వామ్య గొంతుకలను ఈ వేదిక దగ్గరుండి చూసింది. అలా ఏళ్లుగా ప్రజాస్వామ్య పోరాటాలు, చారిత్రక ఉద్యమాలు, సామాన్యుల గొంతుకకు కేంద్రంగా నిలిచిన ప్రముఖ నిరసన వేదిక జంతర్ మంతర్ శకం ముగిసిపోయింది. దిల్లీలో శాంతియుత నిరసనల స్వరూపాన్నే పూర్తిగా మార్చేస్తూ, జంతర్ మంతర్‌ను అధికారిక నిరసన ప్రదేశం హోదా నుంచి పూర్తిగా రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.

### అసలు జంతర్ మంతర్ నిరసన వేదికగా ఎలా మారింది?

స్వాతంత్ర్యానంతరం దశాబ్దాల పాటు దిల్లీలో రాజకీయ ర్యాలీలు, నిరసనలకు ఇండియా గేట్ సమీపంలోని 'బోట్ క్లబ్' లాన్‌లే ప్రధాన వేదికలుగా ఉండేవి. పార్లమెంట్ భవనం, ప్రభుత్వ అత్యున్నత కార్యాలయాలకు అతి సమీపంలో ఉండటంతో ఇక్కడ అప్పట్లో ఆందోళనలు ఉద్ధృతంగా జరిగేవి. అయితే 1988లో రైతు నేత మహేంద్ర సింగ్ టికాయత్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో జరిగిన రైతు ఆందోళనలతో దిల్లీ నడిబొడ్డున ట్రాఫిక్ నిలిచిపోవడం, భద్రతా సమస్యలు తలెత్తడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. 1990ల ప్రారంభంలో రాజ్‌పథ్ (నేటి కర్తవ్యపథ్) పరిసరాల్లో నిరసనల కోసం వేసిన టెంట్లను ప్రభుత్వం తొలగించింది. ఇక్కడ కూడా నిరసనలు పూర్తిగా నిషేధించారు. దీంతో ప్రత్యామ్నాయ మార్గాన్ని వెతుక్కున్న ఆందోళనకారులు క్రమంగా కన్నాట్ ప్లేస్ సమీపంలోని జంతర్ మంతర్ ప్రాంతంవైపు మళ్లారు. అప్పటినుంచి అంటే 1993 నాటికి ఇదే దేశ రాజధానిలో ప్రధాన నిరసన కేంద్రంగా అవతరించింది.

### ఎన్నో చారిత్రక పోరాటాలకు వేదికైన జంతర్ మంతర్

జంతర్ మంతర్ ప్రదేశానికి సంబంధించి పెద్ద చరిత్రే ఉంది. 18వ శతాబ్దంలో ఖగోళ వస్తువులను, వింతలను, గ్రహాలు, కాల గమనాన్ని పరిశీలించడం కోసం మహారాజా సవాయ్



జైసింగ్ ×× నిర్మించిన ఈ ఎత్తైన రాతి కట్టడాల ప్రదేశమే జంతర్ మంతర్. ఈ చారిత్రక ప్రదేశం కాలక్రమేణా పాలకులపై ప్రజలకున్న వ్యతిరేకతను వ్యక్తపరిచే వేదికగా మారింది. ఇక్కడే ఎన్నో చారిత్రక ఉద్యమాలు రూపుదిద్దుకున్నాయి. అవినీతి నుంచి మహిళల భద్రత వరకు, రైతుల సమస్యల నుంచి పరీక్షల నిర్వహణలో అక్రమాల ఆరోపణల వరకు ఎన్నో అంశాలపై ప్రజలు ఇక్కడే గళమెత్తారు. ఇక్కడికి వచ్చిన జనసమూహాలే కాకుండా, వారు లేవనెత్తిన సమస్యలు, అధికారులను జవాబుదారీగా నిలబెట్టాలన్న డిమాండ్లు కూడా ఈ ప్రదేశానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఇక జంతర్ మంతర్ వేదికగా నిర్వహించిన వాటిల్లో ప్రజల దృష్టిని ఆకర్షించిన, చర్చనీయాంశంగా మారిన నిరసనలు, ఆందోళనలు, దీక్షల గురించి ఇప్పుడు చూద్దాం.

1993 జైల్ భరో ఆందోళన- జంతర్ మంతర్ వద్ద జరిగిన ముఖ్యమైన మొట్టమొదటి నిరసనల్లో 1993లో నిర్వహించిన ఈ జైల్ భరో కార్యక్రమం ఒకటి. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, మతతత్వానికి వ్యతిరేకంగా 33 సంస్థలు కలిసి సుమారు 25 వేల మందితో ఇక్కడ భారీ ఆందోళన నిర్వహించాయి. పార్లమెంటులోనూ దీని గురించి చర్చ జరిగింది.

2011 అన్నా హజారే ఉద్యమం- ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే 2011లో చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంతో జంతర్ మంతర్ పేరు మరింత మార్మోగిపోయింది. జన్‌లోక్‌పాల్ బిల్లు కోసం ఆయన చేపట్టిన 5 రోజుల నిరాహార దీక్ష దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఉద్యమమే జంతర్ మంతర్‌ను తర్వాతి రోజుల్లో జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద నిరసనలకు కేరాఫ్‌గా మార్చింది. 2012 నిర్భయ ఘటన- 2012లో దిల్లీలో కదులుతున్న బస్సులో ఓ యువతిపై సామూహిక అత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. దేశాన్ని కుదిపేసిన ఈ నిర్భయ ఘటనపై న్యాయం కోరుతూ వేలాదిగా యువతీయువకులు ఇక్కడే రోడ్డెక్కి తమ గళం వినిపించారు.

2015 ూ=ూ్రా ఆందోళన- మాజీ సైనికాధికారులు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ కోసం ఇక్కడ నెలల తరబడి దీక్షలు చేపట్టారు. 2017 తమిళనాడు రైతుల నిరసన- కరువు కారణంగా పంట నష్టాలకు సహాయం, రుణ మాఫీ కోసం తమిళనాడు రైతులు పుర్రెలు పట్టుకొని దాదాపు 41 రోజుల పాటు జంతర్ మంతర్ కేంద్రంగా చేసిన వినూత్న నిరసన దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది.

2019 జూూా వ్యతిరేక ఆందోళనలు- పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా 2019 డిసెంబరులో ఇక్కడ వామపక్షాలు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. 2021 రైతు కిసాన్ సంసద్- రైతు ఉద్యమ చరిత్రలో జంతర్ మంతర్ వేదికగా జరిగిన కిసాన్ సంసద్ (రైతు పార్లమెంట్) ఒక వినూత్న ఘట్టంగా నిలిచింది. 2021 జులై 22 నుంచి ఆగస్ట్ 9 వరకు రోజుకు 200 మంది రైతులతో ఇక్కడ శాంతియుత నిరసనలు చేపట్టేందుకు కోర్టు, పోలీసుల అనుమతి లభించింది.

2023 రెజ్లర్ల ఆందోళన- ప్రముఖ రెజ్లర్లు, ఒలింపిక్ పతక విజేతలు సహా పలువురు క్రీడాకారులు లైంగిక వేధింపుల ఆరోపణలపై నాటి డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఇక్కడే కూర్చొని నిరసన తెలిపారు. 2026 నీట్- రాజకీయ ఆందోళనలు- నీట్ పేపర్ లీక్ ఆరోపణలతో ప్రధాన ప్రతిపక్షాలు సహా కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలతో జంతర్ మంతర్ పేరు దేశవ్యాప్తంగా మరోసారి మార్మోగిపోయింది.

### జంతర్ మంతర్‌ను ఇప్పుడు ఎందుకు తొలగించాల్సి వచ్చింది?

గతంలోనే శబ్ద కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు, స్థానికులకు ఇబ్బందుల కారణంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ు) 2017లో ఇక్కడ నిరసనలను నిషేధించింది. దీనిపై సుప్రీంకోర్టు 2018లో చారిత్రక తీర్పునిస్తూ- శాంతియుతంగా నిరసన తెలపడం ప్రాథమిక హక్కే అయినప్పటికీ, ప్రజాభద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు సముచితంగా ఉండేలా ఆంక్షలు విధించొచ్చని స్పష్టం చేసింది. అయితే ఇటీవల అక్టోబర్ 10-11 తేదీల్లో జరిగిన ఉద్రిక్త ఆందోళనల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సిఫార్సుల మేరకు దిల్లీ ప్రభుత్వం అక్టోబర్ 12 నుంచి జంతర్ మంతర్‌ను అధికారిక నిరసన ప్రదేశం హోదా నుంచి పూర్తిగా రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దిల్లీలో నిరసనలకు ప్రత్యామ్నాయ స్థలం చూడాలని సుప్రీం కోర్టు సూచించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

### ప్రత్యామ్నాయ వేదికలు ఇవే

అయితే ప్రజల భావప్రకటనా స్వేచ్ఛకు, నిరసన తెలిపే ప్రాథమిక హక్కుకు భంగం కలగకుండా ప్రభుత్వం మరో 3 కొత్త ప్రదేశాలను అధికారిక నిరసన వేదికలుగా ఖరారు చేసింది. వీటిల్లో రామ్‌లీలా మైదాన్, బురారీ గ్రౌండ్, సీబీడీ గ్రౌండ్- ఈస్ట్ దిల్లీ వంటివి ఉన్నాయి. అయితే దశాబ్దాలుగా సామాన్యుల గొంతుకగా మారిన జంతర్ మంతర్- ఇప్పుడు నిరసన ప్రదేశంగా దాని అధికారిక హోదా కోల్పోవడంతో, ప్రజలు తమ గొంతును వినిపించేందుకు ఉన్న వేదికల భవిష్యత్తుపై చర్చ మొదలైంది.

# కోర్టు పరిశీలనలో ఉన్న అంశాలపై సమావేశం నిర్వహించడం న్యాయ నైతికతకు విరుద్ధం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఈసీ విషయంలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున లేవనెత్తాలనుకున్న సమస్యలపై విచారణ ఇప్పటికే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఒక విషయంపై పిటిషన్ పరిశీలనలో ఉన్నప్పుడు దాని గురించి ఇతరులతో చర్చించడం రాజ్యాంగం ప్రకారం అధికార విభజన సూత్రానికి, న్యాయపరమైన ఔచిత్యానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. సీఈసీ జ్ఞానేశ్, ఈసీ, పలువురు విద్యార్థుల అక్రమ అరెస్టులు, మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు వంటి అంశాలపై వినతిపత్రం సమర్పించేందుకు ఖర్గే, రాహుల్ గాంధీ కోరిన సమావేశ అభ్యర్థనను తిరస్కరిస్తూ సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి నుంచి తనకు వచ్చిన అభ్యర్థనపై వీరిద్దరికి మెయిల్‌లో లేఖ పంపారు.

### 'సుప్రీంకోర్టుకు ఆ విషయంలో ఎలాంటి అధికారాల్లేవ్'

"న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడం అనుచితం. అలాగే, ఆయా అంశాలపై కోర్టులో భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పిటిషన్ దాఖలు చేయాలి. ముందుగా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఖర్గే, రాహుల్ పేర్కొన్న అంశాలు ఇప్పటికే భారత సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నాయి. కాబట్టి కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేయడం అనేది భారత రాజ్యాంగంలోని ప్రాథమిక స్వరూప సిద్ధాంతంలో అంతర్భాగమైన 'అధికార విభజన' సూత్రానికి పూర్తిగా విరుద్ధం అవుతుంది. అలాగే ఇది నైతిక విలువలు,




న్యాయపరమైన ఔచిత్యానికి కూడా విరుద్ధం. అంతేకాకుండా ఇండియా కూటమి నేతలు తమ లేఖలో ప్రస్తావించిన అంశాలను పరిష్కరించడానికి భారత రాజ్యాంగం ప్రకారం సుప్రీం కోర్టుకు ఎటువంటి పాలనాపరమైన అధికారాలు లేవు. అయితే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఉన్న అధికార పరిధిని వినియోగించుకుంటూ భారత పౌరులపై ప్రభావం చూపే విషయాల్లోని ప్రధానాంశాలను పరిశీలించాల్సిన బాధ్యత మాపై ఉంది" అని ఖర్గే, రాహుల్‌కు పంపిన లేఖలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికి సుప్రీంకోర్టు కట్టుబడి ఉందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. చట్టపరమైన విధానాల ద్వారా ఎప్పుడైనా సరే ప్రాథమిక హక్కుల అమలును కోరే హక్కు విపక్ష నేతలకు ఉందన్నారు. ఇదే తరహా అంశాలకు సంబంధించిన కొన్ని పిటిషన్ల విచారణ మంగళవారం జరగాల్సి ఉందని తెలిపారు. సుప్రీంకోర్టులో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల మధ్య స్వయంగా (భౌతికంగా) హాజరై సీఈసీ, ఈసీకి వ్యతిరేకంగా పిటిషన్‌ను దాఖలు చేయవచ్చని, లేదంటే 'ఈ- ఫైలింగ్' విధానం ద్వారా ఏ సమయంలోని పిల్ దాఖలు చేయవచ్చని చెప్పారు. అటువంటి పిటిషన్‌ను చట్టప్రకారం సాధ్యమైనంత త్వరగా విచారిస్తామని తాను హామీ ఇస్తున్నానని లేఖలో స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, భారత ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించేందుకు అక్టోబర్ 12న సాయంత్రం 4- 5 గంటల మధ్య సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇండీ కూటమి నేతలు నిర్ణయించారు. ఈ క్రమంలో ఖర్గే, రాహుల్ సీజేఐకి అక్టోబర్ 10న లేఖ రాశారు. అయితే ఈ నిర్ణయాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ తిరస్కరించారు. అందుకు గల కారణాలను వివరిస్తూ ఖర్గే, రాహుల్‌కు లెటర్ పంపారు.

### మోదీ సర్కార్‌పై రాహుల్ ఫైర్

కాగా, సోమవారం కాంగ్రెస్ హెడ్ క్వార్టర్స్ వేదికగా మోదీ సర్కార్‌పై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని మోదీ కాపాడుతున్నారని దుయ్యబట్టారు. నిరసనల వేళ దిల్లీని ఎందుకు జైలుగా మార్చారని ఎండగట్టారు. దేశ ప్రజలు, ప్రతిపక్షాలన్నీ ఒకవైపు ఉంటే మోదీ, అమిత్ షా, అజిత్ ధోబాల్, జ్ఞానేశ్ కుమార్ మరోవైపు ఉన్నారని ఆరోపించారు. వారు ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్నారని మండిపడ్డారు. ఇది మోదీ- రాహుల్ మధ్య జరిగే యుద్ధం కాదని, దేశ యువత భవిష్యత్తు, రాజ్యాంగాన్ని రక్షించడం కోసం జరుగుతున్న పోరాటమని చెప్పారు.

# భారత్‌లోకి చొరబడేందుకు యత్నం

జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) దాటి భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన నలుగురు ఉగ్రవాదులు మందుపాతరల పేలుడులో మరణించారు. వీరిలో లష్కరే తోయిబా కీలక కమాండర్ మహమ్మద్ ఫైజాన్ కూడా ఉన్నట్లు సమాచారం. కృష్ణ ఘాటి సెక్టార్‌లోని నాంగి టెక్రి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన మందుపాతరలు పేలడంతో నలుగురూ అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. మిగిలిన ముగ్గురిని వకాస్, ఇస్తియాక్, ఆసిమ్‌గా గుర్తించారు. ఎల్ఓసీ వెంబడి భద్రతా బలగాలు ఇప్పటికే నిఘాను కట్టుదిట్టం చేశాయి. ఈ ఘటనతో అప్రమత్తమైన సిబ్బంది సరిహద్దు ప్రాంతంలో తనిఖీలు, పర్యవేక్షణను మరింత పెంచారు. కృష్ణ ఘాటి సెక్టార్‌లోని సత్వాల్-నాకి ప్రాంతంలో సోమవారం జీరో లైన్ సమీపంలో పేలుడు జరిగినట్లు అంతకుముందు సమాచారం అందింది. పాకిస్థాన్ వైపు ఎల్ఓసీ వెంబడి కదులుతున్న ఓ బృందం సమీపంలో అనుమానిత ఐఈడీ పేలినట్లు అధికారులు తెలిపారు. ఆ బృందంలో చొరబాటుకు ప్రయత్నిస్తున్న ఉగ్రవాదులు ఉన్నారా? లేక గస్తీ నిర్వహిస్తున్న పాకిస్థాన్ భద్రతా సిబ్బందా? అన్నది తొలుత స్పష్టంకాలేదు.



పేలుడుకు దారితీసిన పరిస్థితులపైనా అధికారులు ఆరా తీశారు. మరోవైపు, మెంధర్ సెక్టార్‌లోని బసోని ప్రాంతంలో సరిహద్దు కంచె సమీపంలో రెండు పాత మందుపాతరలను సైన్యం గుర్తించింది. రహదారి మార్గం నిర్మాణ పనుల సమయంలో సోమవారం ఉదయం 8.25 గంటలకు ఒకటి, మధ్యాహ్నం 12.10 గంటలకు మరొకటి బయటపడ్డాయి. సైనిక నిపుణులు నియంత్రిత పేలుళ్లతో వాటిని నిర్వీర్యం చేశారు. గత వారంలోనూ ఈ ప్రాంతంలో దాదాపు 12 మందుపాతరలను గుర్తించి నిర్వీర్యం చేసినట్లు సమాచారం. ఎల్ఓసీ ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకునేందుకు మందుపాతరలను ఏర్పాటు చేస్తుంటారు. అయితే భారీ వర్షాల కారణంగా అవి బయటపడి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో వాటిని గుర్తించడం, భద్రతను నిరంతరం పర్యవేక్షించడం సైన్యానికి సవాలుగా మారుతోంది.

## రాజ్యాంగ సంస్థలను దూషించడం దారుణం

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ఇండ కూటమి నేతలు చేపట్టిన నిరసనపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, అయితే రాజ్యాంగ సంస్థలను బహిరంగంగా దూషించడం మాత్రం ఖండించదగిన విషయమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ దిశానిర్దేశం లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆ పార్టీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలంటే బాధ్యతాయుతంగా వ్యవహరించే నాయకత్వం అవసరమని అన్నారు. సోమవారం ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో కిరణ్ రిజిజు పోస్టు చేశారు. నిరసన తెలిపే హక్కును ఎవరూ ప్రశ్నించలేరని, కానీ రాజ్యాంగ సంస్థలను దూషించడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన పనితీరును మెరుగుపరుచుకోవాలంటే ఏడాదిలో 200 రోజులు సెలవులు తీసుకోకుండా, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడు ఉండాలని వ్యాఖ్యానించారు. ఆ కామెంట్స్? లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించినవిగా భావిస్తున్నారు. రాహుల్ తరచూ విదేశీ పర్యటనలకు వెళ్తారంటూ బీజేపీ గతంలో పలుమార్లు విమర్శలు చేసిన నేపథ్యంలో రిజిజు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### ఇండీ కూటమి నేతల ర్యాలీ

మరోవైపు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (గా×=) ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీలు ఆందోళన కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో ఇండీ కూటమి నేతలు సోమవారం సుప్రీంకోర్టు వైపు ర్యాలీ చేపట్టారు. ఎన్నికల సంఘం తీరును ప్రశ్నిస్తూ, ఓటు చోరీ ఆరోపణలపై న్యాయపోరాటం చేయాలనే ఉద్దేశంతో ఆ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా ఇతర ఇండీ కూటమి నాయకులు కూడా ర్యాలీలో పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి సంఘం (గూ×ూూ) అధ్యక్షురాలు నేహా బోరా సైతం రాహుల్, ప్రియాంకలతో కలిసి నడిచారు. ఆ ర్యాలీకి 'ప్రజాస్వామ్యం కోసం మార్చ్' అని పేరు పెట్టారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించకూడదని విపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు.

### సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు

ఇక జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పిటిషన్ దాఖలు చేసింది. రాహుల్ గాంధీ ర్యాలీలోనే ఆగిపోవడంతో న్యాయస్థానానికి రాలేకపోయారు. దీంతో ఆయన తరఫున న్యాయబృందమే పిటిషన్ దాఖలు చేసింది. అంతకుముందు, ఓట్ల చోరీ అంశాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌వద్ద లేవనెత్తాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి విజ్ఞాపన పత్రం సమర్పించేందుకు తమకు సమయం ఇవ్వాలని సీజేఐని అభ్యర్థించింది. అయితే, ఇందుకు సీజేఐ తిరస్కరించారు. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న అంశాన్ని విపక్షాలతో చర్చిస్తే అది చట్టవిరుద్ధమే అవుతుందని జస్టిస్ సూర్యకాంత్ విపక్షాలకు లేఖ రాశారు.

### దిల్లీ వీధుల్లో భారీగా పోలీసు బందోబస్తు

ఇండీ కూటమి నేతల ర్యాలీ నేపథ్యంలో దిల్లీలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ర్యాలీ మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. రాజకీయ కార్యకర్తలు, పౌర హక్కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ మాట్లాడుతూ, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు దిల్లీకి వచ్చారని తెలిపారు. ఎస్?ఐఆర్? ప్రక్రియను, ఓటు చోరీ ఆరోపణలను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. హరియాణా, అసోం, బిహార్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలు, ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు పంజాబ్‌లోనూ అదే విధంగా జరిగే అవకాశం ఉందని తమ పార్టీ ఆందోళన చెందుతోందని అన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించకుండా చూడాలనే ఉద్దేశంతోనే ప్రజలు వీధుల్లోకి వచ్చారని వివరించారు.

## ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్..

దేశవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్లు తమ వద్ద అందించే వైద్య సేవలకు వసూలు చేసే చార్జీలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. వైద్య సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్టు కేంద్రం సోమవారం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. ఆసుపత్రులలో చార్జీల ప్రదర్శనకు సంబంధించిన నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో సమీక్షించాలని, రోగులకు, వారి సహాయకులకు చార్జీల వివరాలు సులభంగా కనిపించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె తన లేఖలో కోరారు. చికిత్స ఖర్చులను పారదర్శకంగా ప్రదర్శించడం వల్ల రోగులు, వారి కుటుంబసభ్యులు వైద్యానికి అయ్యే వ్యయంపై ఒక అంచనాకు రాగలరని, తద్వారా ఆర్థికంగా ముందే ప్రణాళిక వేసుకోవడానికి వీలవుతుందని మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది. ఇది బిల్లింగ్ విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించి, వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని పేర్కొంది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్-2010, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (సెంట్రల్ గవర్నమెంట్) రూల్స్-2012 ప్రకారం, ఈ చట్టం వర్తించే రాష్ట్రాల్లోని వైద్య సంస్థలు అందించే అన్ని సేవలు, సౌకర్యాల చార్జీలను తప్పనిసరిగా ప్రదర్శించాలి. ఈ వివరాలను ఇంగ్లీషుతో పాటు స్థానిక భాషలో కూడా అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఆరోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, ఈ నిబంధనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి గుర్తు చేశారు. కేంద్ర చట్టం వర్తించని రాష్ట్రాలు కూడా తమ సొంత నిబంధనల ప్రకారం చార్జీల ప్రదర్శనను తప్పనిసరి చేయాలని సూచించారు. ఇదే సమయంలో భారత్‌లో చికిత్స కోసం వచ్చే విదేశీ రోగుల విషయంలోనూ పారదర్శకత పాటించాలని కేంద్రం కోరింది. మెడికల్ లేదా ఆయుష్ వీసాలపై వచ్చే వారికి అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రముఖంగా ప్రదర్శించేలా ఆసుపత్రులను ప్రోత్సహించాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. దీనివల్ల విదేశీ రోగులు సరైన నిర్ణయం తీసుకోవడానికి, ధరల విషయంలో ఫిర్యాదులు తగ్గించడానికి వీలవుతుందని, వైద్య రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం



దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవస్థ దక్షిణ బంగాళాఖాతం మీదుగా తమిళనాడు, శ్రీలంక తీరం వైపు కదులుతున్నందున దక్షిణ భారతదేశ వ్యాప్తంగా వర్షాలు ఊపందుకోనున్నాయి. దీని ప్రభావంతో ముఖ్యంగా అక్టోబర్ 14 నుంచి కోస్తాంధ్ర, తమిళనాడు తీర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 15న కూడా తీరం వెంబడి వర్షాలు కొనసాగుతాయని తెలుస్తోంది. అక్టోబర్ 16 నుంచి 19 మధ్య ఈ వర్షాలు క్రమంగా లోతట్టు ప్రాంతాలకు విస్తరించనున్నాయి. తమిళనాడులోని అంతర్గత ప్రాంతాలు, కేరళ, రాయలసీమ, దక్షిణ కర్ణాటక, కర్ణాటక తీర ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయి. కొన్ని చోట్ల పిడుగులు, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. తక్కువ సమయంలో తీవ్రమైన వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో అక్కడక్కడా ఆకస్మిక వరదలు సంభవించే అవకాశాన్ని కొట్టిపారేయలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ఉపసంహరణ చివరి దశలో ఉన్నందున, బంగాళాఖాతంలో ఏర్పడుతున్న ఈ వాతావరణ వ్యవస్థ ఈశాన్య రుతుపవనాల ఆగమనానికి దోహదపడొచ్చని భావిస్తున్నారు. అక్టోబర్ 15 నుంచి 20 మధ్య కాలంలో ఈశాన్య రుతుపవనాలు దక్షిణ భారతదేశంలోకి ప్రవేశించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ అల్పపీడనం తుపానుగా మారే అవకాశం లేనప్పటికీ, గణనీయమైన వర్షపాతాన్ని ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి

# బీసీల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత**

**నియోజకవర్గంలో రూ.250 కోట్లతో 65 శాతానికి పైగా అభివృద్ధి పనులు- మంత్రి వాసంశెట్టి సుభాష్**

**కూటమి నిర్ణయాలకు కట్టుబడి.. ఐకమత్యంతో ముందుకు సాగాలని బీసీ నేతలకు పిలుపు**

**రామచంద్రపురం, అక్టోబర్ 12:( మీ వార్త ప్రతినిధి ):** బీసీల అభ్యున్నతి, రాజకీయ సాధికారత, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముకగా నిలుస్తున్నారని, బీసీల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.రామచంద్రపురం పట్టణంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బీసీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వాసంశెట్టి సుభాష్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బీసీ కులాల ఐక్యవేదిక నాయకుడు పెంద్ర రమేష్ తదితరులు హాజరయ్యారు. నియోజకవర్గంలోని వివిధ బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత ఎన్టీఆర్‌ది**

ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు.. బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ అనే అనుబంధం దశాబ్దాలుగా కొనసాగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ బీసీలకు రాజకీయంగా గుర్తింపు కల్పించేందుకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ గొడ్డలి పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించారని మంత్రి విమర్శించారు. బీసీల హక్కుల గురించి మాట్లాడే ముందు గతంలో వారి రాజకీయ ప్రాతినిధ్యానికి జరిగిన నష్టంపై వైఎస్సార్‌సీపీ సమాధానం చెప్పాలని అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు ఎన్డీఏ కూటమి ప్రయత్నించగా, వైఎస్సార్‌సీపీ అడ్డంకులు సృష్టించిందని ఆరోపించారు. చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఎదురైన న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలోనూ, బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీపరంగా 34 నుంచి పైబడి ప్రాతినిధ్యం కల్పించేందుకు కూటమి కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.కొంతమంది వైఎస్సార్‌సీపీ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ కులాల పేరును ఉపయోగించుకుంటున్నారని మంత్రి సుభాష్ విమర్శించారు. అవినీతి ఆరోపణలు ఎదురైనప్పుడు లేదా చట్టపరమైన ఇబ్బందులు వచ్చినప్పుడు మాత్రమే బీసీ కులాన్ని ప్రస్తావిస్తూ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. బీసీల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేయడమే నాయకుల బాధ్యత కావాలని పేర్కొన్నారు.

తనపై కొంతమంది రాజకీయంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, తాను లేదా తన కార్యక్రమాల్లో అవినీతి జరిగినట్లు ఎవరైనా నిరూపిస్తే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు.

**రూ.250 కోట్లతో రామచంద్రపురం అభివృద్ధి**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి, 65 శాతానికి పైగా అభివృద్ధి సాధించామని మంత్రి వివరించారు. రానున్న కాలంలో మరిన్ని నిధులు తీసుకొచ్చి రామచంద్రపురం నియోజకవర్గాన్ని సువర్ణ రామచంద్రపురంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇరిగేషన్, బ్రిడ్జిల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.3,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. రానున్న సంవత్సర కాలంలో నియోజకవర్గంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

మాజీ మంత్రి వేణు బీసీ కులాల ధ్రువీకరణ పత్రాల మంజూరు అంశంలో ప్రజలను తప్పుదోవ పట్టించారని మంత్రి విమర్శించారు. బీసీల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన నాయకులు వాస్తవాలతో మాట్లాడాలని సూచించారు.

**పేదల సేవే నా జీవిత లక్ష్యం**

"మానవసేవే మాధవసేవ" అనే స్ఫూర్తితో తాను సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని మంత్రి సుభాష్ తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరి గుండె ఆగిపోకూడదనే సంకల్పంతో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు.

ప్రభుత్వపరంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు వ్యక్తిగతంగా, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా, సీఎస్ఆర్ నిధుల సహకారంతోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వివరించారు. ప్రజలకు సేవ చేయడం ద్వారానే మానవ జన్మకు సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు.

**కూటమి నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి**

ఎన్డీఏ కూటమి తీసుకునే నిర్ణయాలకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు కట్టుబడి ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరఫున ఎవరికి అవకాశం కల్పించినా, వారిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ మేరకు నాయకులు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.

కులమతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతోందని, బీసీలంతా ఐకమత్యంతో ఉండి ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.

**బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం - గుత్తుల సాయి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి మాట్లాడుతూ.. బీసీలకు పార్టీపరంగా 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ, సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తిగతంగా, సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రజలకు సహాయం అందించడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.

బీసీలంతా ఐకమత్యంగా ఉండాలి - కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం

సమ్మేళనానికి అధ్యక్షత వహించిన కూటమి పార్టీ సీనియర్ నాయకుడు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. బీసీలంతా ఐకమత్యంగా ఉండి ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. కులమతాలకు అతీతంగా అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి పనిచేస్తోందని తెలిపారు.

బీసీ సంఘాల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**కూటమి ఐక్యతతో స్థానిక సంస్థల్లో ముందుకు సాగుదాం**

ఏఎంసీ చైర్మన్ అక్కల రేశ్వంత రాయ్ మాట్లాడుతూ.. బీసీల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కూటమి అధిష్టానం నిర్ణయాలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కూటమి పార్టీల మధ్య ఐక్యతే ప్రజాసేవకు బలమని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో కూటమి నిర్ణయాలకు కట్టుబడి, సమష్టి కృషితో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక నాయకుడు పెంద్ర రమేష్‌తో పాటు దంగేటి గౌరీశంకర్, మేడిశెట్టి సూర్యనారాయణ, సనపల ధనరాజు, వనుం వీరబ్రహ్మం,టేకుమూడి, సత్యనారాయణ, వెదుర్లయ్య, కుడుపూడి ఫణితేజ, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. బీసీల ఐక్యత, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఘోర ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

కోల్పోవడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

**రెయిలింగ్‌ను ఢీకొని.. కారులో మంటలు**

ప్రాథమిక సమాచారం ప్రకారం.. వెస్ట్ బైపాస్‌పై ప్రయాణిస్తున్న ఎలక్ట్రిక్ కారు రోడ్డు పక్కనున్న రెయిలింగ్‌ను ఢీకొట్టినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో కారులో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. మంటలు వేగంగా వ్యాపించడంతో అందులో ప్రయాణిస్తున్నవారు బయటపడేందుకు అవకాశం లేకపోయినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణాలు, మంటలు చెలరేగడానికి దారితీసిన పరిస్థితులపై అధికారిక విచారణ పూర్తికావాల్సి ఉంది. వాహనం రెయిలింగ్‌ను ఢీకొట్టిన తీరు, ప్రమాదం జరిగిన సమయంలోని పరిస్థితులు, అగ్నిప్రమాదానికి గల కారణాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

**మృతులు వీరే..**

ఈ ప్రమాదంలో నున్నకు చెందిన కొమ్మారెడ్డి రాందేవ్ (39), ఆయన తల్లి కొమ్మారెడ్డి అరుణ (56), కొమ్మారెడ్డి మహాత్ర (1), నంబూరుకు చెందిన తిగురు విజయ (48) మృతి చెందినట్లు గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. నంబూరులో జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ప్రమాద వార్త తెలియగానే మృతుల బంధువులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తమవారు విగతజీవులుగా మారడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.



**ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఎలక్ట్రిక్ కారులో మంటలు చెలరేగి నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోడ్డు రెయిలింగ్‌ను కారు ఢీకొట్టడంతో మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించిన విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**నారా లోకేశ్ సంతాపం**

ఈ దుర్ఘటనపై మంత్రి నారా లోకేశ్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ వెస్ట్ బైపాస్‌పై జరిగిన ప్రమా దంలో నలుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివే సిందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మృతులకు నివాళులర్పి స్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: హోంమంత్రి అనిత**

విజయవాడ వెస్ట్ బైపాస్ ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతి చెందడం బాధాకరమని పేర్కొంటూ మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**ప్రమాదంపై దర్యాప్తు**

ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, వాహనం అదుపుతప్పడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కారు రెయిలింగ్‌ను ఢీకొన్న తీరు, మంటలు వ్యాపించిన పరిస్థితులు, ఇతర సాంకేతిక అంశాలను పరిశీలించాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఒకే ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం విజయవాడ పరిసర ప్రాంతాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. క్షణాల్లో జరిగిన ఈ ఘోర ఘటనతో బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. గాయపడిన వ్యక్తి

## ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

-మొదటిపేజీ తరువాయి

మరికొందరికి తొలిసారిగా గవర్నర్ పదవులు కేటాయించారు. తాజా నిర్ణయం ప్రకారం సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ మాథూర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించారు. కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు తమిళనాడు బాధ్యతలు అప్పగించారు. ఝార్ఖండ్‌కు చెందిన సీనియర్ నాయకుడు బ్రజ్ మోహన్ రామ్‌ను ఒడిశా గవర్నర్‌గా నియమించారు. డాక్టర్ సుధా యాదవ్‌కు కర్ణాటక గవర్నర్ బాధ్యతలు అప్పగించగా, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్‌ను ఉత్తరాఖండ్ గవర్నర్‌గా నియమించారు. దుష్యంత్ గౌతమ్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్**

గవర్నర్ల నియామకాల్లో ప్రధాన మార్పుగా కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సిక్కిం గవర్నర్‌గా పనిచేస్తున్న ఓం ప్రకాశ్ మాథూర్‌ను కేరళకు నియమించారు. దీంతో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.

**కొత్తగా నలుగురికి అవకాశం**

ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు బ్రజ్ మోహన్ రామ్, డాక్టర్ సుధా యాదవ్, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్, దుష్యంత్ గౌతమ్‌లను నియమించారు. ఈ నియామకాలతో ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవులకు కొత్త వ్యక్తులు బాధ్యతలు చేపట్టనున్నారు. గవర్నర్లు రాష్ట్రాల్లో రాజ్యాంగ పరిరక్షణ, శాసనసభ సమావేశాలకు సంబంధించిన రాజ్యాంగపరమైన విధులు, ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సందర్భోచిత బాధ్యతలు నిర్వహిస్తారు.

**బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అమలు**

రాష్ట్రపతి భవన్ ప్రకటన ప్రకారం ఈ నియామకాలు సంబంధిత వ్యక్తులు తమ కొత్త పదవుల బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. కొత్త గవర్నర్లు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వహించనున్నారు. ఆరు రాష్ట్రాలకు సంబంధించి చేపట్టిన ఈ నియామకాలు, బదిలీలు దేశవ్యాప్తంగా రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**కొత్త గవర్నర్ల జాబితా**

కేరళ -- ఓం ప్రకాశ్ మాథూర్
తమిళనాడు -- రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్
ఒడిశా -- బ్రజ్ మోహన్ రామ్
కర్ణాటక -- డాక్టర్ సుధా యాదవ్
ఉత్తరాఖండ్ -- డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్
సిక్కిం -- దుష్యంత్ గౌతమ్

## మారనున్న తిరుపతి స్వరూపం

-మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా రూ.1,332 కోట్లతో యాత్రికుల కోసం వసతి సముదాయాలు నిర్మించనున్నారు. నాలుగు బ్లాకుల్లో 2,700 గదులు అందుబాటులోకి రానుండగా, రోజుకు 15 వేల మందికి పైగా భక్తులు బస చేసే వీలుంటుంది.

రూ.160 కోట్లతో నిర్మించే నూతన అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులు భోజనం చేయవచ్చు. వీటితో పాటు రూ.486 కోట్లతో నాలుగు పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తారు. వీటిలో ఒకేసారి 16 వేల మంది భక్తులు విశ్రాంతి తీసుకోవచ్చు. రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపేలా బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయం, రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ కూడా ఈ టౌన్‌షిప్‌లో భాగంగా ఉండనున్నాయి.

**టీటీడీ ఉద్యోగుల సొంతింటి కల సాకారం**

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న టీటీడీ ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 418 ఎకరాల విస్తీర్ణంలో 5,192 మంది టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించే లేఅవుట్ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ లేఅవుట్‌లో అంతర్గత బీటీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు రూ.230 కోట్లు వెచ్చించనున్నారు.

మాస్టర్ ప్లాన్ రహదారులతో మారనున్న రూపురేఖలు

తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రూ.242 కోట్ల వ్యయంతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను కూడా సీఎం ప్రారంభించారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే నగరంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడనుంది. ప్రత్యేకించి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి మూడు కొత్త మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. ఈ సమగ్ర ప్రాజెక్టుల ద్వారా తిరుపతిని ఆధ్యాత్మిక రాజధానిగా మాత్రమే కాకుండా, అత్యుత్తమ మౌలిక వసతులున్న నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై సోషల్ మీడియా విభాగానికి సజ్జల దిశానిర్దేశం

తాడేపల్లి : సోషల్ మీడియా విభాగం కేవలం పోస్టులు పెట్టే వ్యవస్థ కాదు.. పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే శక్తిగా మారాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల



రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సోషల్ మీడియా విభాగం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు దొడ్డా అంజిరెడ్డి, లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. "గ్రామస్థాయి వరకు నెట్‌వర్క్‌ను విస్తరించి, లోకల్ కంటెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎన్నికల్లో ప్రతి ఘటనను విజువల్ ఎవిడెన్స్‌గా రికార్డు చేయాలి. సోషల్ మీడియా పోస్టుల్లో భాష హుందాగా, విషయం బలంగా ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సోషల్ మీడియా విభాగం అత్యంత కీలకంగా వ్యవహరించాలి. కంటెంట్ క్రియేట్ చేయడం ఒక్కటే కాదు, పార్టీ నుంచి వచ్చే మెసేజ్‌లను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. సోషల్ మీడియా పార్టీ వ్యవస్థకు శరీరంలో రక్త ప్రసరణలాంటిది. ప్రజా భిప్రాయాన్ని చేరుకోవడంలో, పార్టీ వాదనను ప్రజల ముందు ఉంచడంలో దాని పాత్ర అత్యంత కీలకం. సోషల్ మీడియా విభాగం అన్ని అనుబంధ విభాగాలతో అనుసంధానమై పనిచేయాలి. గ్రామం, మండలం, నియోజకవర్గం వారీగా నెట్‌వర్క్ పెంచాలి.లోకల్ కంటెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు.

# మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం హర్షణీయం





**కుక్కునూరు అక్టోబర్ 12(మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ రూ.1.55 లక్షల (కోటి 55 లక్షల) నిధులు మంజూరు చేయడం, పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు రూ.60 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) హర్షం వ్యక్తం చేశారు.కుక్కునూరు మండలంలోని గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగడం సంతోషకరమని అన్నారు.కుక్కునూరు మండల అభివృద్ధికి సహకరిస్తూ నిధులు మంజూరు చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ , పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) తెలిపారు.కుక్కునూరు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# 12వ వేతన సవరణ సంఘం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దినేష్ కుమార్

**అమరావతి,అక్టోబరు12:('తెలుగు రాష్ట్రం ప్రతినిధి ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల పెంపుదలకు సంబంధించిన 12వ వేతన సవరణ సంఘం చైర్మన్ గా విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈమేరకు ఆయన సోమవారం ఎపి సచివాలయంలో పిఆర్సి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు.1983 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆయన గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.ఈనెల 1వ తేదీన దినేష్ కుమార్ చైర్మన్ గా 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జిఓఎంఎస్ సంఖ్య 200 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.ఏడాది లోగా పిఆర్సి నివేదికు సమర్పించాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్న నేపథ్యంలో ఆయన పిఆర్సి చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు.పిఆర్సి చైర్మన్ గా రాష్ట్రంలో గల అన్ని ప్రభుత్వ శాఖల నుండి సమాచారాన్ని తీసుకోవడంతో ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నుండి పూర్తి వివరాలు సేకరించి పూర్తి స్థాయి అధ్యయనం చేసిన తదుపరి వేతనాల పెంపుదలకు సంబంధించి ఏడాది గడువులోగా పిఆర్సి నివేదికను దినేష్ కుమార్ ప్రభుత్వానికి సమర్పిస్తారు. పిఆర్సి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన దినేష్ కుమార్ ను రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వి.వినయ్ చంద్,అదనపు కార్యదర్శి గౌతమ్ అల్లాడలు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు.అదే విధంగా రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ఆఉద్యోగ సంఘం ప్రతినిధులు దినేష్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# పార్లమెంటు పరిధిలో రూ. 20 కోట్ల రోడ్ల పనులకు అనుమతి

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్.

**ఏలూరు, అక్టోబర్ 12:** వీబీ–జీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ఈ ఏడాది (2026–27) దాదాపు 20 కోట్ల విలువైన సీసీ రోడ్లకు అనుమతులు మంజూరు చేశామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎన్నికల కోడ్ రాకముందే ఇప్పటి వరకూ మంజూరైన పనులను వెంటనే మొదలు పెట్టాలని నాయకులకు, అధికారులకు ఎంపీ సూచించారు. ఈ మేరకు ఏలూరు పార్లమెంటు పరిధిలోని 27 మండలాల టీడీపీ ఇన్‌ఛార్జిలు, నాయకులతో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా మాట్లాడిన ఎంపీ, ఆ వివరాలను మీడియాకు విడుదల చేశారు. ఎమ్మెల్యేలు, మండల నాయకులు, ప్రజల నుంచి తన వద్దకు వచ్చిన వినతుల మేరకు దాదాపు అన్ని పనులు కూడా మంజూరు చేయడం జరిగిందని ఎంపీ స్పష్టం చేశారు. మంజూరు చేసిన పనుల వివరాలను ఎమ్మెల్యేలకి, మండల పార్టీ అధ్యక్షులకి, పార్టీ ఇంచార్జిలకు అందరికీ కూడా తన కార్యాలయం ద్వారా సమాచారం అందించామని చెప్పిన ఎంపీ, పనులు మంజూరు అయిన గ్రామాలలో వెంటనే శంకుస్థాపనలు చేసి, పనులు మొదలు పెట్టాలని కోరారు.




2026–27 ఏడాదికిగాను ఇప్పటి వరకూ మంజూరు చేసిన పనుల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం రూ.19.8 కోట్లు విలువైన సీసీ రోడ్లు మంజూరు చేసినట్లు ఎంపీ వివరించారు. పంచాయతీల తీర్మానాలు అందకపోవడం వల్ల పనులు మంజూరు కాని గ్రామాలకు రాబోవు రోజుల్లో రెండో విడతలో నిధులు మంజూరు చేస్తామని ఎంపీ తెలిపారు.గత ఏడాది భారీగా స్మశానవాటికలకు నిధులు కేటాయించామని, వాటి పనులు దాదాపు పూర్తికావచ్చాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ చెప్పారు. అయితే, ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు స్మశానవాటికలకు నిధులు కేటాయించడంలేదన్నారు. స్మశానవాటికలకు రాబోవు రోజుల్లో మళ్ళీ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఏలూరు పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాలలో మండల నాయకులు, ఇంచార్జిలు గాని, సర్పంచులుగానీ, ప్రజలుగానీ ఎవరెవరు రోడ్లు అడిగారో వాళ్ళందరికీ కూడా సీసీ రోడ్లు మంజూరు చేశామని ఎంపీ స్పష్టం చేశారు. అన్ని పనులు వెంటనే మొదలుపెట్టాలని మండల పార్టీ నాయకులకు, పార్టీ ఇంచార్జిలకు ఎంపీ దిశానిర్దేశం చేశారు.

# పిజిఆర్ఎస్ దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి

**ఏలూరు, అక్టోబర్, 12 :** పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం లో ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీ రీఓపెన్ కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలన చేసి, నిబంధనల మేరకు అర్జీదారునికి సంతృప్తికరమైన రీతిలో అర్జీని పరిష్కరించాలన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ లో 285 అర్జీలు అందాయని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.

సోమవారం పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలలో కొన్ని... ఉంగుటూరు మండలం అక్కుపల్లి గోకవరం గ్రామానికి చెందిన టి. సత్యనారాయణ తన దరఖాస్తులో తమ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు కి చెందిన స్థలాన్ని కొందమంది ఆక్రమించుకున్న కారణంగా రోడ్డు నిర్మాణ పనులలో ఆటంకాలు ఏర్పాటుతున్నాయని, ఆక్రమణలు తొలగించాలని కోరారు. భీమడోలు మండలం చెట్టున్నపాడుకు చెందిన ఉదారకొండ విజయరాజు తన దరఖాస్తులో తన స్వంత స్థలంలో పంచాయతీ రాజ్ శాఖ వారు డ్రైనేజీ నిర్మిస్తున్నారని తొలగించాలని కోరారు. పెదపాడు మండలం వట్లూరుకు చెందిన ఐ. చంద్రమౌళి తన అర్జీలో వట్లూరు మినీ బైపాస్ నుండి ఏ .పి .హోసింగ్ బోర్డు వయా పెదపాడు రోడ్డును మినీ బైపాస్ నుండి హోసింగ్ బోర్డు వరకు 15 అడుగులు సిమెంట్ రోడ్డు వేయాలని కోరారు. లింగపాలెం మండలం అయ్యపరాజుగూడెం గ్రామానికి చెందిన



సిహెచ్. శాంతమ్మ తన అర్జీలో తన స్వంత స్థలాన్ని పక్క స్థలం వారు ఆక్రమించారని, ఇదేమని ప్రశ్నించినందుకు తనపై దాడిచేశారని, తనకు న్యాయం చేయాలనీ కోరారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంనకు చెందిన సొంగా లక్ష్మి తన అర్జీలో తన భర్త మరణించారని, తన కుమారుడు తనను హింసిస్తూ, ఇంటినుండి బయటకు తరిమివేస్తున్నదని, తనకు న్యాయం చేయాలనీ కోరారు. దెందులూరు మండలం గంగన్నగూడెం గ్రామానికి చెందిన పి . వెంకటసుబ్బయ్య తన అర్జీలో సీతంపేట గ్రామంలో గ్రామ సచివాలయమ, రైతుభరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మించిన కాంట్రాక్టర్ నాని, తనకు బిల్లులు చెల్లింపులో పంచాయతీ కార్యదర్శి ఇబ్బందులు పెడుతున్నారని తెలియజేసారు. సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను పంపి, సంబంధిత అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, డివిజన్, మండల సర్వేయర్లు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడిగొంది అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన

## రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**పోలవరం మీ వార్త అక్టోబర్ 12**పోలవరం మండలంలోని చేగొండపల్లి, సింగన్నపల్లి, మామిడిగొంది గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను ఏపీ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్, పోలవరం నియోజకవర్గ టీడీపీ నాయకురాలు కొవ్వాసు జగదీశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించి, చిన్నారులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బందితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. చిన్నారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన సేవలు అందేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పశుసంవర్ధక రైతుల సమస్యలు పరిష్కరించాలి

## పీజీఆర్ఎస్ లో బీజేపీ నేతలు వినతి



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్,** 12 అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పశుసంవర్ధక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, జనతా వారధి జిల్లా కన్వీనర్ చీకరమెల్లి శ్రీనివాసరావు అమలాపురం కలెక్టరేట్ లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో జనతా వారధి కార్యక్రమం ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ పశువైద్యుల కొరత, పశుగ్రాస సమస్యలు, బీమా క్లెయిమ్‌లు, మరణ పరిహారం చెల్లింపుల్లో జాప్యం, గోకులం షెడ్ల పెండింగ్ బిల్లులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పశువైద్యుల ఖాళీలను భర్తీ చేసి, 1962 మొబైల్ పశువైద్య సేవలను సమర్థంగా అమలు చేయాలని, పశువుల బీమా పరిహారాన్ని సకాలంలో చెల్లించి, గోకులం షెడ్ల పెండింగ్ బిల్లులను త్వరగా విడుదల చేయాలని కోరారు. పాడి రైతులకు రుణాలు, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు అందించడంతోపాటు పశుగ్రాసం, పాల సేకరణ సదుపాయాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, గోకరకొండ గంగన్న స్వామి, కొండేటి జయలక్ష్మి, మెహబూబా, డీవీఎస్ రాజు, యనమదల వెంకటరమణ, అరిగెల తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆడ శిశువును కాపాడుకుందాం సృష్టిని రక్షించుకుందాం.

## జే అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు; బీ జయరాం.




**ఏలేశ్వరం; అక్టోబర్ 12(మీ వార్త విలేకరి)** ఆడ శిశువును కాపాడుకుందాం–సృష్టిని రక్షించుకుందామని జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు బి జయరాం పిలుపునిచ్చారు.ఈ మేరకు అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి, మండలంలోని లింగంపర్తి గ్రామంలో జె అన్నవరం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో, ఆడ శిశువుల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు బి జయరామ్ మాట్లాడుతూ, ఆడ శిశువుల ప్రాముఖ్యతను వివరిస్తూ "ఆడ శిశువును కాపాడుకుందాం -- సృష్టిని రక్షించుకుందాం" అని పిలుపునిచ్చారు. 18 ఏళ్ల లోపు బాల్య వివాహాలు మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీల వల్ల తల్లులలో రక్తహీనత, అధిక రక్తపోటు వంటి ప్రాణాంతక సమస్యలు రావడంతో పాటు, పోషకాహార లోపం వల్ల అకాల ప్రసవాలు జరిగి తక్కువ బరువుతో పుట్టే శిశువులలో రోగనిరోధక శక్తి తగ్గి మరణాల రేటు పెరుగుతుంది.లింగ వివక్ష కారణంగా పెరుగుతున్న భ్రూణ హత్యల వల్ల స్త్రీ, పురుషుల నిష్పత్తి దెబ్బతింటోందని, వీటిని అరికట్టడానికి పి సి పి ఎన్ డి టి చట్టం ద్వారా లింగ నిర్ధారణ చేయడం నేరమని, ఉల్లంఘిస్తే జైలు శిక్ష, జరిమానాలు మరియు లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ బాల్య వివాహాలను అరికట్టి ఆడ శిశువును కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జి నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు పి నాని బాబు, డి రాజు, ఎం ఎల్ హెచ్ పి జి గౌతమి, ఏఎన్ఎం కే సుబ్బలక్ష్మి,ఆశాలు శాంతి, శ్రీదేవి, రాణి, నాని తల్లి, చంటమ్మ, సత్యవతి తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీ వైఖరికి నిరసనగా బీజేపీ మహిళా మోర్చా ధర్నా

## మహిళల పట్ల అవమానకరంగా వ్యవహరించడం సరికాదు

## కాంగ్రెస్, ఇండియా కూటమి ఆందోళనలు అర్థరహితం: బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్




**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 12** ఢిల్లీలో రాహుల్ గాంధీ మహిళల పట్ల వ్యవహరించిన తీరును నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గడియార స్తంభం వద్ద బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు యెల్లాన శకుంతల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మహిళల పట్ల అవమానకరంగా, అసభ్యకరంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ మహిళా మోర్చా నాయకులు, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీలో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు, ఇండియా కూటమి చేస్తున్న ఆందోళనలకు అర్థం లేదని విమర్శించారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓట్లను తిరిగి పునరుద్ధరించాలనే డిమాండ్‌పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మరణించినవారి ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, చిరునామాలు గుర్తించలేని ఓట్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారి ఓట్లను తిరిగి ఎలా పునరుద్ధరిస్తారని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా అనర్హమైన, నకిలీ, డూప్లికేట్ ఓట్లను గుర్తించడం అవసరమని పేర్కొన్నారు. ఒకే వ్యక్తికి రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉండటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అపోహలు సృష్టిస్తూ, రాజ్యాంగబద్ధమైన వ్యవస్థల పట్ల అగౌరవంగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లను ఆయన తప్పుబట్టారు. దేశంలో పటిష్టంగా ఉన్న ప్రజాస్వామ్య, పాలనా వ్యవస్థలను బలహీనపరిచే విధంగా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.

మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని బీజేపీ మహిళా మోర్చా నాయకులు పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజా జీవితంలో ఉన్న నాయకులు మహిళల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కొండేటి జయలక్ష్మి, జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి మెహబూబా, జిల్లా మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ కుసుమ సునీత, జిల్లా కార్యదర్శి మోకా ఆదిలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరమెల్లి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, ఆక్వా కల్చరల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గోకరకొండ గంగన్న స్వామి, ఎస్ ఐ ఆర్ కన్వీనర్ సంసాని రత్న కుమార్, అల్లవరం మండల అధ్యక్షులు కట్టా నారాయణమూర్తి మరియు నాయకులు, బీజేపీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పేదల కష్టాలు మాకు తెలుసు.. ఎప్పుడూ మీ వెంటే ఉంటాం: రమాదేవి






**నెల్లూరు జిల్లా అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** నెల్లూరులో చిరు వ్యాపారులకు మంత్రి నారాయణ కుటుంబం భరోసా.గోమతి నగర్ క్యాంప్ కార్యాలయంలో ఉచిత తోపుడు బండ్ల పంపిణీ ఎన్నికల హామీని నిలబెట్టుకున్న మంత్రి నారాయణ కుటుంబం నియోజకవర్గంలో ఇప్పటివరకు 888 తోపుడు బండ్లు అందజేత.పేద వీధి వ్యాపారులకు అండగా మంత్రి నారాయణ సతీమణి రమాదేవి.నెల్లూరు గోమతి నగర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను ఉచితంగా పంపిణీ చేసి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అద్దె బండ్ల భారంతో సతమతమవుతున్న పేద వీధి వ్యాపారుల కన్నీళ్లను తుడిచేందుకు ఈ బండ్లను అందజేశారు. ?నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కష్టాలు చూసిన మంత్రి నారాయణకు పేదల ఆకలి బాధలు, ఇబ్బందులు బాగా తెలుసని రమాదేవి భావోద్వేగంతో పేర్కొన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు నియోజకవర్గంలో వివిధ విడతల్లో మొత్తం 888 తోపుడు బండ్లను పేద వ్యాపారులకు ఉచితంగా అందజేసినట్లు ఆమె వెల్లడించారు. మంత్రి నారాయణతో పాటు ఆయన కుమార్తెలు సింధు, శరణి కూడా ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని గుర్తుచేశారు. సిటీ నియోజకవర్గంలో వీధి వ్యాపారులు, వికలాంగులు మరియు అనారోగ్యంతో బాధపడే ప్రతి పేద కుటుంబానికి మంత్రి నారాయణ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు.

# వి.ఎం. బంజర్‌లో చంటి మొబైల్స్ షాప్‌ను ప్రారంభించిన సండ్ర వెంకట వీరయ్య





**తల్లాడ మీ వార్త ప్రతినిధి. 12.10.2026** పెనుబల్లి మండలం వి.ఎం. బంజర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చంటి మొబైల్స్ షాప్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా షాప్ యజమాని చంటి మరకలకు శుభాకాంక్షలు తెలిపిన సండ్ర వెంకట వీరయ్య గారు, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందుతూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం షాప్ యజమాని చంటి, సండ్ర వెంకట వీరయ్య గారికి జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. అలాగే మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు గారు, మాజీ జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు గారు, సీనియర్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు గారిని కూడా శాలువాలతో సత్కరించారు. షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేయోభిలాషులు చంటికి శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# పురాతన ఖబరస్థాన్ కు మౌలిక వసతులు కల్పించాలి

## సీసీ రోడ్డు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆనందరావుకు మసీదు కమిటీ వినతి





**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 12:** అమలాపురం పట్టణంలోని ప్రాచీన కాలంనాటి ముల్లా ముస్తఫా మసీదుకు అనుబంధంగా ఉన్న పురాతన ఖబరస్థాన్లో (ముస్లిం స్మశాన వాటిక )మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మసీదు కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును కలిసి వినతిపత్రం అందించారు. కె.ఎన్.ఎఫ్. రోడ్డు పక్కన కుంకాల సందు వద్ద సుమారు 420 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఖబరస్థాన్ ఎకరంన్నర విస్తీర్ణంలో ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. అమలాపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ముస్లింల అంత్యక్రియలు ఇక్కడ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖబర్స్థాన్( ముస్లిం స్మశాన వాటిక) లో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు పెరిగిపోవడంతో పాటు విషపురుగుల సంచారం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఖబరస్థాన్లోకి వెళ్లేందుకు సుమారు 200 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మించాలని, రాత్రి వేళల్లో అంత్యక్రియలు నిర్వహించేందుకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేనువారు కోరారు. అవసరమైన నిధులు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖబరస్థాన్ కమిటీ మహమ్మద్ వలీ, మొహిద్దిన్, జిఎం ఖాన్, ఎస్ లాల్, కమిటీ సభ్యులు పాటు మొహమ్మద్ బషీర్, పాల్గొన్నారు.

# అమలాపురం ఆర్.టీ.సీ,డిపో నందు హెవీ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తుల



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్,** 12 ఎ.పి.యస్.ఆర్.టి.సి, అమలాపురం డిపో నందు నిర్వహించుచున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు త్వరలో 13 వ బ్యాచ్ శిక్షణా తరగతి ప్రారంభించబడుతున్నదని, 21 సం.లు నిండి, లైట్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, డ్రైవింగ్ లో ఒక సంవత్సరం అనుభవం కలిగినవారు హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు కె.స్.రావు, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్, 94407 72183 సంప్రదించాలని అమలాపురం డిపో మేనేజర్ శ్రీ ప్రేమ్ కుమార్ తెలియపరిచారు.

# స్థానిక ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ లో నిర్వహక్ దళ్ గా

## జనసేన మండల ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్..



**పోలవరం మీ వార్త అక్టోబర్ 12** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంలో భాగంగా క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించేందుకు జనసేన చీఫ్ పార్టీ అధినాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ పార్లమెంట్ కో ఆర్డినేషన్ కమిటీల నియామకంలో భాగంగా పోలవరం నియోజకవర్గ స్థానిక ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ లో నిర్వహక్ దళ్ గా తెలగం శెట్టి రామప్రసాద్ ను పార్టీ అధిష్టానం నియమించడం పట్ల జనసేన మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలగం శెట్టి రామప్రసాద్ కు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన మండల ఉపాధ్యక్షులుగా తెలగం శెట్టి రామప్రసాద్ ఎన్నో సేవలు అందిస్తున్నారని పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తున్నారని అదేవిధంగా స్వచ్ఛందంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అటువంటి ప్రజాదరణ ఉన్న తెలగం శెట్టి రామప్రసాద్ ను స్థానిక ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ లో నిర్వహక్ దళ్ గా నియమించడం అభినందనీయమని అన్నారు. తమపై నమ్మకంతో ఎన్నికల కో- ఆర్డినేషన్ కమిటీ లో నిర్వహక్ దళ్ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలగం శెట్టి రామప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన చీఫ్, పార్టీ అధినాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ కు, జిల్లా స్థాయి నాయకులకు, మండల అధ్యక్షులు గుణపర్తి చిన్నికి, సహకరించిన ప్రతి ఒక్కరికి తెలగంశెట్టి రాంప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు..

# ముటుకులలో శ్రీ గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన రేణుక ఎల్లమ్మ తల్లి



**పుల్లలచెరువు, అక్టోబర్ 12 ( మీ వార్త):**పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల నుంచి అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటల నుంచి అష్టోత్తర శతనామావళి పూజలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.సాయంత్రం 7 గంటల నుంచి భజన కార్యక్రమం నిర్వహించగా, రాత్రి 9 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

# విద్యుత్ కోతలతో రైతు ల ఇక్కట్లు..



**జీలుగుమిల్లి . (మీ వార్త ప్రతినిధి)** మండలంలో పి. నారాయణపురం సబ్ స్టేషన్ పరిధిలో రైతులు కరెంటు కోతలతో సతమతమవుతున్నారు, గత ఏడు రోజుల నుండి, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇవ్వవలసిన కరెంటు నిర్ణత సమయానికి ఇవ్వకపోవడంతో వేసిన పంటలు ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు, లక్షలాది రూపాయల అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్నామని అన్నారు. ఒకపక్క వర్షాలు పడక రైతులు ఆందోళన చెందుతుంటే, అప్రకటిత విద్యుత్ కోతలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు .అధికారులు రైతులకు ఇవ్వవలసిన ఏడు గంటల కరెంటు కూడా కోతలతో ఇబ్బంది పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియపరచగా పైన సప్లై ఆగిందని సమాధానం చెబుతున్నారని వారు తెలిపారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి లో కరెంటు వచ్చేదాకా పడిగాపులు కాయవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం వ్యవసాయాలకు ఇచ్చే ఏడు గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వాలని రైతులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ ఇచ్చే ఏర్పాటు అధికారులు చేయాలని రైతులు కోరుకుంటున్నారు, రైతులకు నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని లేనిపక్షంలో సబ్ స్టేషన్ను ముట్టడిస్తామని తెలిపారు. అధికారులు స్పందించి తమకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని కోరారు.

# సోమిరెడ్డికి మొరగడం, ముఖం చాటేయడం అలవాటే - కాకాణి





నెల్లూరు జిల్లా అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి) శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండల కేంద్రంలో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు సోమిరెడ్డితో అభివృద్ధి లో పోటీ పడగలను కానీ అవినీతిలో పోటీ పడలేనని ఎద్దేవా చేసిన కాకాణి. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ ...నాకన్నా ముందు సోమిరెడ్డి ఈరోజు పొదలకూరులో పర్యటించాడు, ఎన్నికల సమయంలో మాత్రమే చంద్రబాబు, సోమిరెడ్డికి ప్రజల అభివృద్ధి, సంక్షేమం గుర్తుకొస్తాయని సోమిరెడ్డి ఏదో ఒరగపెట్టినట్టుగా కలరింగ్ ఇవ్వడం, ఉన్నవి లేనివి మాట్లాడడం,విచ్చలవిడిగా అవినీతికి పాల్పడడం తప్ప, సోమిరెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం లో చేసింది ఏమీ లేదన్నారు 28 నెలలుగా సోమిరెడ్డికి చేతగాక, ఏమీ చేయలేక గత ప్రభుత్వంలో మేము చేసిన పనులకు వంకలు పెట్టడం తప్ప సోమిరెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు, సోమిరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు వెలగబెట్టింది ఏమీ లేదని, సోమిరెడ్డి చేయలేని పనులు వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చాక నేను చేసి చూపించానని సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం చేపడితే, సోమిరెడ్డికి మాట్లాడడానికి ఏమీ లేక డ్రైన్లు సరిగా లేవని చెప్పడం సిగ్గుచేటు అన్నారు సోమిరెడ్డి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమం కుంటుబడిందని మాటలు చెప్పి వెళ్లిపోవడం తప్ప, ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు సోమిరెడ్డి ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓటు వేయమంటున్నాడు, అభివృద్ధిని చూసి ఓటు వేసే పనైతే సోమిరెడ్డి కి ఎందుకు అంత భయం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారిపై రోజుకొక దొంగ కేసు పెట్టి, పోలీసు స్టేషన్లలో పెట్టి, జైళ్లకు పంపిస్తూ,బెదిరిస్తున్నారని మండిపడ్డారు.అభివృద్ధిని చూసి ఓట్లు వేసే పనైతే సోమిరెడ్డి ముఖారవిందాన్ని చూసి బ్రహ్మాండమైన అందగాడు ఎమ్మెల్యే అని, తన అంత ఉత్సాహవంతుడు, విద్యాధికుడు, దూరదృష్టి గలవారు ,చేతివాటం ప్రదర్శించడంలో ఇంకెవరూ లేరని ప్రచారం చేసుకోవడం, పరిపాలన బ్రహ్మాండంగా ఉందని చెప్పుకోవడం మానేసి, వైఎస్సార్సీపీ వాళ్లను ఏదో ఒక విధంగా భయాందోళనకు గురిచేసి గెలవాలనే లక్ష్యంతో చూస్తున్నారని విమర్శించారు.

# ఆత్మకూరు అభివృద్ధికి రూ.107 కోట్లతో పనులు









**నెల్లూరు జిల్లా అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి )** రూ.29 కోట్లతో మరో 167 అభివృద్ధి పనులకు శ్రీకారం అక్టోబర్ 13న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా నాలుగు లేన్ల రహదారికి వర్చువల్‌గా భూమిపూజ.రూ.20 కోట్లతో సమగ్ర క్రీడా కేంద్రం.. రూ.2 కోట్లతో నగరవనం స్థానిక సంస్థల ఎన్నికలకు మూడు పార్టీల సమన్వయంతో సిద్ధం : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు ఆత్మకూరు, అక్టోబర్ 11:నేటిమనదేశమ్ సబ్ ఎడిటర్ ఆత్మకూరు పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే రూ.107 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, వీటిలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల పనులు దాదాపు పూర్తికావచ్చాయని వివరించారు. ఆదివారం సాయంత్రం ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథిగృహంలో మంత్రి ఆనం పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా రూ.50,000 కోట్ల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) రహదారి ప్రాజెక్టులో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీకి మరో రూ.29 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. ఈ నిధులతో చేపట్టనున్న 167 అభివృద్ధి పనులకు సంబంధించి అక్టోబర్ 12వ తేదీన మూడు విడతల్లో భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉదయం 9 గంటలకు పేరారెడ్డిపల్లి ప్రాంతంలో 25, 26, 27వ వార్డుల్లో, ఉదయం 11 గంటలకు నలంద స్కూల్ ప్రాంతంలో 3, 4, 5, 6, 7, 8, 9, 11, 12, 13, 24వ వార్డుల్లో, సాయంత్రం 4 గంటలకు టెక్కే వీధి ప్రాంతంలో 10, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23వ వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# జనసేన పార్టీలో కష్టంఫలించింది సమన్వయ కర్తగాఅంబటి అరుణలి

**నరసాపురం అక్టోబర్ 12 మీ వార్త జిల్లా ప్రతినిధి.**
సాల్మన్ రాజు
కష్టపడితే ఫలితం ఖచ్చితంగా ఉంటుందని జనసేన పార్టీ వీర మహిళ నిరూపించింది నరసాపురం నియోజకవర్గం నరసాపురం పట్టణానికి చెందిన అంబటి అరుణ గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రజారాజ్యం పార్టీకి పనిచేశారు ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనం కావడంతో కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు కొన్ని సంవత్సరాల క్రితం కొణిదల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించడంతో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు సేవా కార్యక్రమాలు పవన్ కళ్యాణ్ ఇంప్రెస్ గా తీసుకుని 2014లో జనసేన పార్టీలోచేరారు జనసేనా పార్టీలో కష్టపడి పనిచేస్తు తోటి వీరమహిళాళ్లతో పనిచేశారు 2019 జనసేన పార్టి అభ్యర్థి అయినా బొమ్మిడి నాయకర్ పరాజయం పాలైన ఆమె నాయకర్ అడుగుజాడల్లోనే నడిసారు 2024 లో జనసేన అభ్యర్థి బొమ్మిడి నాయకర్ గెలుపు కోసం ఆమె రాత్రులు పగలు తేడా లేకుండా కష్టపడి నాయకర్ వెంటే ఉండి ప్రజలను ఓట్లు అభ్యర్థించి "నాయకర్" గెలుపుకొసం కష్టపడడంతో జనసేన పార్టీ అధిష్టానం గుర్తించి ఆమెకు నరసాపురం నియోజకవర్గం సమన్వయ కర్తగా నియమించడంతో ఆమె సంతోషానికి అవధులు లేకుండా పోయింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సోమవారం నాడు ఆమె మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఫలితం ఎప్పుడు ఉంటదని అన్నారు ఉదాహరణకు నేనే నిదర్శనం అన్నారు నాకు ఈ పదవ రావడానికి కారణం నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గ ప్రజలు, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఆమెకి పదవి రావడంతో నరసాపురం నియోజకవర్గ ప్రజలు,



జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,హర్షం వ్యక్తం చేస్తు అభినంధనలు తెలియజేశారు.

# నియోజకవర్గం అభివృద్ధిలో మరో ముందడుగు

**రూ. 17.79 కోట్లతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి)**
తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగుగా గ్రామీణ రహదారుల అభివృద్ధి మరియు హౌసింగ్ కాలనీలకు మెరుగైన రవాణా సదుపాయాల కల్పన లక్ష్యంగా ఏపీ ఆర్ఆర్ఎస్పీ, ఎస్ఏఎస్సీఐ గ్రాంట్లు మరియు ఇతర నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో రహదారులను నిర్మించేందుకు మొత్తం రూ. 17 కోట్ల 79 లక్షల 50 వేల అంచనా వ్యయంతో కుంచనపల్లి నుంచి జువ్వలపాలెం, తాడేపల్లిగూడెం నుంచి రాజీవ్ గృహకల్ప, ఎల్ అగ్రహారం నుంచి రాజీవ్ గృహకల్ప, చినతాడేపల్లి నుంచి ఎలాగ్రహారం వయా కొండ్రుపోలు, బంగారుగూడెం నుంచి కొండ్రుపోలు వయా జగ్గన్నపేట, నవాబుపాలెం నుంచి వీరంపాలెం వయా పట్టింపాలెం, కొమ్ముగూడెం నుంచి కూనవరం, నవాబ్ పాలెం నుంచి దండగర్ర వయా సోషల్ వెల్ఫేర్ స్కూల్, ఇటుకలగుంట నుంచి ఆరుగొలను, యాగర్లపల్లి నుంచి జట్లపాలెం, ఎన్ హెచ్ ఫైవ్ నుంచి జట్లపాలెం, ఉమామహేశ్వరం నుంచి జట్లపాలెం, పెంటపాడులో సిసి రోడ్డు, పడమర విప్పర్రులో రెండు అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, కస్బా పెంటపాడు నుంచి గణపవరం, రావికుంట, అత్తిలి నుంచి అలంపురం గ్రామాలకు రహదారులు నిర్మించేందుకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, హౌసింగ్ కాలనీలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల ప్రయాణ ఇబ్బందులను తగ్గించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలను అందించడం, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి





పవన్ కళ్యాణ్ మరియు కూటమి ప్రభుత్వ సహకారంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. నాణ్యమైన రహదారుల నిర్మాణం, గ్రామీణ మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనుల అమలుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఈతకోట తాతాజీ, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి,అడపా ప్రసాద్, పసల కొండా, పాలూరి వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ, మద్దిపాటి ధర్మేంద్ర,వాడపల్లి సుబ్బరాజు,పసుమర్తి రామ్ లక్ష్మణ్, నరిసే సోమేశ్వర రావు, సమయం మంతుల కాశి తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎస్. జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి ఆలయం అభివృద్ధి చెందాలి.



**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** ద్వారకాతిరుమల శ్రీ చిన్న వెంకన్న దేవస్థానం దత్తత ఆలయమైన ఐ.ఎస్. జగన్నాథపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన సుదర్శన హోమంలో జనసేన నాయకులు గడ్డమణుగు రవికుమార్, కరాటం సాయి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో మరింత అభివృద్ధి చెంది భక్తులకు కొంగుబంగారంగా విరాజిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయం సాధించాలని ఆకాంక్షించారు. పోలవరం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. మహిమాన్వితమైన లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సుదర్శన హోమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు..

# మైనార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్ కు ముస్లింల ఆధ్వర్యంలో ఘన సన్మానం..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.12.10.2026** కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ తల్లాడ మండల అధ్యక్షులుగా నియామకం అయిన షేక్ నిజాముద్దీన్ కు సోమవారం తల్లాడ ముస్లిం సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముస్లిం మత పెద్దలు సదర్ అక్బర్, మౌలానా, ముజిద్ రెహమాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ముస్లింలకు ఈ పదవి రావడం హర్సనీయమన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ముస్లింలను గుర్తించి ఈ పదవి ఇవ్వటం పట్ల ముస్లిం సోదరులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి ముస్తఫా, పటాన్ నాగులుమీరా, ఏన్మ్కార్ షేక్ నిజాముద్దీన్, డాక్టర్ సైదా ఖాజా మియా, షేక్ చాంద్ పాషా, జానీ, షేక్ జానీమియా, కాసింసా గిద్దే, మాజీ నాయక్ సదర్ షేక్ మెహరాజ్, షేక్. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైసీపీ మండల విస్తృతస్థాయి సమావేశం



**కుక్కునూరు అక్టోబర్ 12 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరులో నేడు వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వైసిపి నాయకులు తెలిపారు. మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు సత్కరించనున్నారు.ముఖ్య అతిథిగా తెల్లం బాలరాజు హాజరు కానునట్లు మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ తెలిపారు... ఈ సందర్భంగా తాండ్ర రాజేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంపొందించుకోవడానికి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకోవడానికి ఈ సమావేశం ఒక వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు...

# పీజీఆర్ఎస్ లో ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్ ఏసుబాబు



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం. యేసుబాబు ప్రజల వద్ద నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, ఆస్తి పన్ను, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. కొన్ని ఫిర్యాదులపై వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరించి, ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యం. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి. భవానీ బాబు, మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకటరమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జీ. సీతారాం, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాద్ రావు, స్వర్ణ గ్రామం - వార్డు మేనేజర్ నాగరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి వి. జగదీశ్వర్ రావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన గర్లంక నానీ జాన్ పాల్



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 12** : మండలంలోని అరట్లకోట గ్రామానికి చెందిన విద్యార్థి గర్లంక నానీ జాన్ పాల్ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు (అండర్-14) ఎంపికఅయ్యాడు. నానీ జాన్ పాల్ ప్రస్తుతం మంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం, కోటవురట్ల గవర్నమెంట్ హై స్కూల్లో ఈ నెల 9 న జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్ ట్రైల్స్ లో నానీ జాన్ పాల్ అసాధారణ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. నానీ జాన్ పాల్ తండ్రి గర్లంక కృపారావు ప్రస్తుతం గుంటపల్లి స్వర్ణ గ్రామంలో వెల్ఫేర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన గర్లంక నానీ జాన్ పాల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ జి వి లక్ష్మి, పిడి ఎన్ రవి కుమార్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందించారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ముమ్మిడివరం, అక్టోబర్ 12'( మీ వార్త )** చిన్నకొత్తలంక గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో కొలువైయున్న శ్రీ విజయ దుర్గ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవంలో బాగంగా 2 వ రోజు సోమవారం శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులు దర్శనం చేసుకున్నారు. పి టి వి వర్మ , వర లక్ష్మి దంపతులు తో పాటు మరియు దంతులూరి గజేంద్ర వర్మ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## వైసీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ

పాల్గొన్న వైసిపి ఇంచార్జి ఉప్పాల రమేష్ (రాము)



**గూడూరు, అక్టోబర్ 12' ( మీ వార్త ప్రతినిధి ):**
మండల విస్తృత స్థాయి సమావేశంలో వైసిపి ఇంచార్జి ఉప్పాల రాము పాల్గొన్నారు. మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల విస్తృత స్థాయి సమావేశం మరియు పార్టీ పదవుల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, పలువురు నేతలకు ఐడీ కార్డులను వ పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఉప్పాల రాము కార్యకర్తలు కు అందజేశారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆ బాధ్యత మరీ ముఖ్యంగా పార్టీ పదవులు పొందిన వారందరిపై ఉంటుంది అని అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం అని అన్నారు. పార్టీ గెలుపే లక్ష్యంగా మండలంలో, గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఏకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు దిశగా పని చేయాలని తెలిపారు...ఈ కార్యక్రమంలో గూడూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## తిరుపతి కి రంగా రాధా మిత్రమండలి శ్రీ బుల్లెట్ ధర్మారావు ని సత్కారం



**తిరుపతి అక్టోబర్ 12(మీ వార్త ప్రతినిధి)** ఈరోజు తిరుపతికి విచ్చేసినటువంటి రంగా రాధా మిత్రమండలి శ్రీ బుల్లెట్ ధర్మారావు ని కలవడం జరిగినది ఈ సందర్భంగా శ్రీ వంగవీటి రంగా గారిని స్మరించుకుంటూ ఆయన సేవలను ఆ మహా వ్యక్తి యొక్క ఆశయాలను ఇప్పుడు ఉన్నటువంటి మన జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు మనకు ఉండడం మనకు చాలా అదృష్టం ఇప్పుడున్న రాజకీయాల్లో ఆయన చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు గాని అలాగే పంచాయతీ శాఖ ప్రథమ స్థానంలో నిలిపినటువంటి గొప్ప వ్యక్తి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు భవిష్యత్తులో ఇంకా రాష్ట్రాని అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలని భగవంతుని వేడుకుంటున్నాను అలాగే ఈ అవకాశాన్ని నాకు కల్పించినటువంటి శ్రీ అజయ ప్రసన్నకుమార్ గారికి మరియు మా సోదరులు డిసిఎస్ రాయల్ గారికి అలాగే పొర్లదండల ఈశ్వర రాయల్ గారికి గోపి రాయల్ గారికి అంకాలమ్మ గుడి చైర్మన్ శ్రీ కొండ రాజమోహన్ కి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ.
బంగారు వెంకటేష్ తిరుపతి పార్లమెంట్ కమిటీ మెంబర్ జనసేన పార్టీ.

## ధాన్యం కొనుగోలుపై రైతులతో జాయింట్ కలెక్టర్ ముఖాముఖి

రైతుల సందేహాలను అడిగి తెలుసుకున్న కె.ఆర్. కల్పశ్రీ



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద సోమవారం రాబోయే ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురయ్యే సమస్యలు, ధాన్యం విక్రయానికి సంబంధించిన సందేహాలపై చర్చించారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టే దిశగా రైతులతో మాట్లాడారు.రైతులకు ధాన్యం విక్రయ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, కొనుగోళ్లకు సంబంధించి ఉన్న సందేహాలను సంబంధిత అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎన్. సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. సునీత, పౌరసరఫరాల డీఎం ఇబ్రహీం, రైతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హోరాహోరీగా జనరల్ లేడీ చైర్మన్ ఎన్నిక.. బీజేపీ, టీడీపీ, వైసీపీల నుండి బరిలో నిలిచేది వీరేనా? ప్రజల్లో జోరుగా చర్చ



**నరసాపురం అక్టోబర్ 12మీ వార్త జిల్లా ప్రతినిధి.** ఎన్నికల నేపథ్యంలో జనరల్ లేడీ చైర్మన్ పదవికి సంబంధించి నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం అప్పుడే వేడెక్కింది. ఈ ప్రతిష్టాత్మక స్థానం నుండి ప్రధాన పార్టీల తరపున బలమైన మహిళా నాయకురాళ్లు బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయంటూ ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.ప్రజా బాహుళ్యంలో వినిపిస్తున్న సమాచారం భారతీయ జనతా పార్టీ (బిజెపి) తరపున గన్నాబత్తుల సత్యవతి రేసులో ముందున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ (టిడిపి) నుండి సిరిగి నీడి రాజ్యలక్ష్మి అభ్యర్థిత్వం ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయని స్థానికులు భావిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసిపి) తరపున కావలి రామ సీత నాని బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ముగ్గురు నాయకురాళ్లకు ప్రజల్లో మంచి గుర్తింపు, పట్టు ఉండటంతో ఈసారి జనరల్ లేడీ చైర్మన్ ఎన్నిక అత్యంత ఆసక్తికరంగా మారబోతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ అధిష్ఠానాల అధికారిక ప్రకటనలు వెలువడాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ప్రజల్లో మాత్రం వీరి పేర్లే ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

## జిల్లాస్థాయి స్కేటింగ్ లో మూడు కాంస్య పథకాలు సాధించిన శ్రీ చైతన్య చిన్నారి



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం శ్రీ చైతన్య పాఠశాల యందు నాలుగవ తరగతి చదువుతున్న బాదం రిత్విక్ సాయి శ్రీ రామ్ (8) ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా, జిల్లాస్థాయి స్కేటింగ్ పోటీలలో మూడు కాంస్య పథకాలు సాధించాడు. 150 మీటర్ల రింక్ 4, 500 మీటర్ల రింక్ 5, 1000 మీటర్ల రింక్ 6, మూడు విభాగాలలోను రిత్విక్ ప్రతిభ కనబరిచి మూడు కాంస్య పథకాలు సాధించాడు. తాడేపల్లిగూడెం పట్టణ ఎస్సై బాదం శ్రీనివాస్ కుమారుడు రిత్విక్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఆరు మాసాల వ్యవధిలోనే అకుంఠిత దీక్షతో తర్ఫీదు పొంది ఈ విజయం సాధించాడని తల్లిదండ్రులు బాదం శ్రీనివాస్, శ్రీమతి రమ్యకృష్ణ తెలియజేశారు. ఈ చిన్నారిని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ శివ దుర్గ ప్రసాద్, కోఆర్డినేటర్ రామారావు, ప్రధానోపాధ్యాయురాలు విజయ పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## అమ్మాజీ స్కాన్ సెంటర్ ప్రారంబించిన ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు,గుత్తుల సాయి



**ముమ్మిడివరం అక్టోబర్ 12 మీవార్త ప్రతినిధి**
డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం టౌన్ లో "అమ్మాజీ స్కాన్ సెంటర్ " ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు గారితో కలిసి పాల్గొని ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చించినాడ బ్రిడ్జిపై 24 గంటల పాటు రాకపోకలు బంద్

**రాజోలు అక్టోబర్ 12** అక్టోబర్ 15 ఉదయం 6 గంటల నుంచి 16 ఉదయం 6 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా: చించినాడ బ్రిడ్జిపై రోడ్డు బేరింగ్ మరమ్మతు పనుల నేపథ్యంలో అక్టోబర్ 15వ తేదీ ఉదయం 6 గంటల నుంచి అక్టోబర్ 16వ తేదీ ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు అన్ని రకాల వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు.

**ద్విచక్ర వాహనాలకు సైతం అనుమతి లేదు!**
మరమ్మతు పనుల సమయంలో భారీ వాహనాలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు సహా ఎలాంటి వాహనాలనూ బ్రిడ్జిపైకి అనుమతించరు. వంతెనపై సురక్షిత రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఈ మరమ్మతులు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## చేగొండపల్లిలో ఘనంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతుల ముద్దుల కుమార్తె చిన్నారి ధ్రువిజాక్ష పుట్టినరోజు వేడుకలు



**పోలవరం మీ వార్త అక్టోబర్ 12** పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతుల ముద్దుల కుమార్తె ధ్రువిజాక్ష పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి నివాసంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్నారి కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంబరాలు చేసుకుంది. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, స్థానికులు, పలువురు టీడీపీ నాయకులు హాజరై చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఆత్మీయుల సందడి, శుభాకాంక్షల నడుమ వేడుకలు ఆనందోత్సాహాలతో సాగాయి. చిన్నారి పుట్టినరోజు వేడుకలతో చేగొండపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పుట్టినరోజు వేడుకలలో కొయ్యలగూడెం టీడీపీ సీనియర్ నాయకులు జేష్ఠ రామకృష్ణ ఉప్పుటి వెంకట రావు నరేష్ చౌదరి కొవ్వాసు శ్రీను చెగొండపల్లి యూత్ పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో 91 పోలింగ్ బూత్‌ల తనిఖీలు పూర్తి



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 12** : అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం అధికారులు పాయకరావుపేట మండలంలో పోలింగ్ బూత్‌ల తనిఖీలను పూర్తి చేశారు. సీఐ ఎం వినోద్ బాబు, తహసీల్దారు ఎస్ఎ మహేశ్వరరావు, ఎంపీడీఓ బి శరత్ బాబు తమ సిబ్బందితో కలిసి సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో 53 ప్రదేశాల్లో ఉన్న మొత్తం 91 పోలింగ్ బూత్‌లను సందర్శించి తనిఖీలు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, ప్రహరీ గోడలు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి వివరాలను నమోదు చేశారు. తనిఖీలకు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సదుపాయాలపై ఈ తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## ఏం పి టి సి రేసులో బిజెపి నేత కొర్ర రాంమూర్తి.



**అనంతగిరి,అక్టోబర్ 12 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లుంగపర్తి సెగ్మెంట్లో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లుంగపర్తి వాలసి పంచాయతీ ల రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.ఈసారి ఎంపీటీసీ అభ్యర్థిగా కొర్ర రాంమూర్తికి,కూటమి పార్టీ నుండి టికెట్టు కేటాయించినట్లు పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల సోమరాజు తెలిపారు.లుంగపర్తి సిగ్మెంట్లో కాషాయ జెండా ఎగరేయాలని భావిస్తున్న భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఇక్కడ గెలుపు గుర్రాల కోసం అన్వేషణ మొదలుపెట్టింది.ఈ క్రమంలోనే బిజెపి మండల ఉపాధ్యక్షులు కొర్ర రాంమూర్తి,రేసులో ముందంజలో ఉన్నట్లు పార్టీ నాయకులు వెల్లడించారు.మండల ఉపాధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి,స్థానిక ప్రజలతో ఉన్న మంచి సంబంధాలు ఆయనకు కలిసివచ్చే అంశాలను స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు.గ్రామంలోని వివిధ వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాంమూర్తికి,టికెట్ కేటాయిస్తే విజయం ఖాయమని ఆయన అనుచరులు మద్దతుదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు హైకమాండ్ సైతం స్థానికంగా బలమైన పట్టున్న,ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులకే టికెట్లు కేటాయించాలని యోచిస్తుండటంతో,కొర్ర రాంమూర్తి పేరు దాదాపు ఖరారయ్యే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ విషయమై పార్టీ అధిష్ఠానం త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని దిమా వ్యక్తం చేశారు.

# వైసీపీ సభ్యత్వం ఉచితం, రూ. 5 లక్షల ప్రమాద బీమా వర్తింపు

వైసిపి ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి)** పట్టణంలోని 34, 35 వార్డుల్లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం పూర్తిగా ఉచితమని, సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని వివరించారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలకు బలం చేకూర్చేలా, పార్టీ పట్ల వారి నిబద్ధతకు గుర్తింపుగా ఈ గుర్తింపు కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్తకు పార్టీ పరంగా గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. పార్టీ కమిటీల్లో నియమితులై పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబానికి పార్టీ తరపున రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. కూటమి పార్టీలు వారి కార్యకర్తల నుంచి ఇన్సూరెన్స్ సభ్యత్వ రుసుము కింద రూ. 300 లు వసూలు చేసి ఇన్సూరెన్స్ ఇస్తున్నారని, వైఎస్సార్సీపీ మాత్రం ఉచిత సభ్యత్వంతోనే 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొర్రెల శ్రీను, టౌన్ ఇన్చార్జిలు, వివిధ హోదాల నాయకులు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కొండ్రుకోట ఆర్ఆర్ కాలనీలో దుర్గలమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న

మాజీ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి,



**పోలవరం మీ వార్త అక్టోబర్ 12** పోలవరం కొండ్రుకోట గ్రామంలోని ఆర్ఆర్ కాలనీలో శ్రీ దుర్గలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు అల్లూ జగన్, పైడా నాగరాజు, బీజేపీ సీనియర్ నాయకుడు కరిబండి నాగరాజు, ఈసీఐఎల్ డీజీఎం పూనెం మురళీకృష్ణ, ఆయన భార్య రాధ, ఐటీడీఏస్ డైరెక్టర్ జి. అనిల్‌కుమార్ భార్య రామలక్ష్మీదేవి, గ్రామ పెద్ద మూలెం గంగరాజు భార్య మూలెం కుమారి, కడబాల విష్ణురెడ్డి, ఉపాధ్యాయురాలు భవాని, మాజీ ఎంపీపీ వేలూరుపాడు కొండలదేవి పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు మేడీ బొట్టా ముక్కయ్య, మాజీ ఎస్సై వెట్టి కన్నయ్య, కడబాల పుల్లారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కల్లం నీలయ్య, ఉపాధ్యాయుడు పూనెం శ్రీనివాస్, ఎల్ఐసీ డీఓ పూనెం కన్నపరాజు దొర, ఆలయ కమిటీ సభ్యులు తమా కన్నపరాజు, కొటం గంగాదేవి, ఎమ్మెల్యే రాచ అబ్బులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.
అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణ





**నెల్లూరు జిల్లా అక్టోబర్ 12 (మీ వార్త ప్రతినిధి )** ట్రాన్స్ జెండర్లకు ఇళ్ల పట్టాల పంపిణీ. ట్రాన్స్ జెండర్లకు మంత్రి నారాయణ మరో శుభవార్. 140 మందికి ఇళ్ల పట్టాలు, ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటన. పెన్షన్ పంపిణీలో ఇచ్చిన హామీ నేడు పూర్తి. నేడు 19 మందికి ఇళ్ల పట్టాలు అందజేత, జై నారాయణ అంటూ ట్రాన్స్ జెండర్ల నినాదాలు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా పాటిస్తూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి నారాయణ.. నెల్లూరు నగరంలో ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం మరో చారిత్రక అడుగు వేసి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు..?ఆగస్టు 1వ తేదీన 4వ డివిజన్లో మంత్రి నారాయణ గారు పర్యటించి పెన్షన్లు పంపిణీ చేస్తున్న సమయంలో, ట్రాన్స్ జెండర్లు తమకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని ఆయనను కోరారు. వెంటనే స్పందించిన మంత్రి , తహశీల్దార్ మరియు జేసీలను అలాగే కమిషనర్ గారిని అప్రమత్తం చేసి వారికి తక్షణమే పట్టాలు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ?అధికారులు వెంటనే ఏర్పాట్లు చేయగా, ఈరోజు 19 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరవ్యాప్తంగా ట్రాన్స్ జెండర్లు మొత్తం ఎంతమంది ఉన్నారని మంత్రి నారాయణ ఆరా తీయగా 140 మంది ఉన్నారని తెలిపారు. స్పందించిన ఆయన, నగరవ్యాప్తంగా ఉన్న ఆ 140 మంది ట్రాన్స్ జెండర్లందరికీ త్వరలోనే ఇళ్ల పట్టాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు. ?అంతేకాకుండా, ఇళ్లు కట్టుకునే ప్రతి ఒక్కరికి తన సొంత మరియు పిల్లల నిధుల నుంచి 50,000 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ పట్టాలు అందుకునే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా 2.5 లక్షల సాయం కూడా త్వరలోనే అందేలా చూస్తామన్నారు. గతంలో కర్నూలులో ఉన్నప్పుడే ట్రాన్స్ జెండర్ల పెన్షన్ల కోసం జీవో తెచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, ట్రాన్స్ జెండర్లు సహా అందరికీ న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తమ సమస్యను సత్వరమే పరిష్కరించి ఇళ్ల పట్టాలు అందించినందుకు ట్రాన్స్ జెండర్లు అందరూ మంత్రి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ జై నారాయణ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ సుజాత ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ నగర తాసిల్దార్ మరియు , మాజీ కార్పొరేటర్ సంక్రాంతి కళ్యాణ్..నగర అధ్యక్షుడు మామిడల మధు, శైలజ, నారాయణ రెడ్డి, స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# - శ్రీ లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు రైస్ మిల్లు ప్రాంగణంలో సర్వ మాలధారణ స్వాములకు మొదలైన భిక్ష కార్యక్రమం..

22 వ వార్షికోత్సవం..

ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు, శ్రీ రెడ్డి అప్పల నాయుడు గారు..



**ఏలూరు, అక్టోబర్ 12:-** ఏలూరు నియోజకవర్గం బాలాజీ థియేటర్ రోడ్డు లో ఉన్న శ్రీ లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు గారి రైస్ మిల్లు ప్రాంగణం నందు సోమవారం సర్వ మాలధారణ స్వాములకు మండల రోజుల పాటు భిక్ష కార్యక్రమాన్ని అయ్యప్ప అన్నసమారాధనోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి రోజు శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మీ గణపతి హోమాన్ని లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు, ఉషారాణి దంపతులు, లింగమల్లు సంతోష్ హారిక దంపతులు ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. మొదటి రోజు భిక్ష ప్రదాతలుగా కొక్కొండ అమరవాణి గారి నిఖిలేష్ హేమ దంపతులు వ్యవహరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు, ఆర్టీసీ జోన్ 2 చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు గారు హాజరై భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలూరులో అయ్యప్ప అన్న సమారాధనోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో సర్వమాలధారణ స్వాములకు ఈరోజు నుండి సుమారు 51 రోజుల పాటు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత 22 సంవత్సరాలుగా శ్రీ లింగమల్లు శ్రీనివాస్ గారి బృందం మరియు అయ్యప్ప అన్నసమారాధనోత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో స్వాములకు ఉదయం వద్ద మధ్యాహ్నం భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. గత 22 సంవత్సరాలుగా అనేకమంది నిత్యం వెయ్యి మందికి పైగా స్వాములు బిక్షా కార్యక్రమాన్ని ఆరగిస్తున్నారని, ఆ స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా అన్ని సౌకర్యాలతో పాటు అందజేయడం జరుగుతుందన్నారు. అయ్యప్ప భక్తులకు 22 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహిస్తున్న అన్నసమారాధనోత్సవ కమిటీ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఆ అయ్యప్ప స్వామి పట్ల వీళ్లు చూపించే భక్తి భావనతో ఆ అయ్యప్ప స్వామి వారి కృప చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఇది చాలా గొప్ప కార్యక్రమం అని, ఏలూరు నగరానికి ఇది ఒక శుభకరంగా భావిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి మంచి జరగాలనీ దీక్ష ధారణ చేపట్టిన సర్వ మాలధారణ స్వాములందరూ భక్తి భావనతో క్రమశిక్షణతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు అయ్యప్ప అన్నసమారాధనోత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు దివ్యశ్రీ మోటూరి కనకేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు నూకల రామకృష్ణ, గౌరవ సలహాదారులు తడికమళ్ళ ప్రసాద్ గురుస్వామి, అధ్యక్షులు లింగమల్లు శ్రీనివాసేంద్ర బాబు, కార్యవర్గ సభ్యులు లింగమల్లు సంతోష స్వామి, కందుల జగన్మోహన్ రావు, ఉక్కుర్తి రాంబాబు స్వామి, బి.జి.కె. మురళీధర్, నూకల తిరుమల రావు, మోటూరి గంగాధర్ రావు, బి.వి. అప్పారావు, మరడాని శ్రీనివాసరావు, జగపతి మనోహరం గురుస్వామి, తలారి రాము గురుస్వామి, దాడి అప్పారావు గురుస్వామి, ఇతర కార్యవర్గ సభ్యులు, జనసేన నాయకులు ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగిరెడ్డి కాశీ నరేష్, రెడ్డి గౌరీ శంకర్, మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సర్వ మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు..

## పట్టభద్రుల ఓటు నమోదు కోసం ఓటరుకార్డు తప్పనిసరి కాదు

పట్టభద్రుల నియోజవకవర్గంలో ఓటు నమోదు కోసం ఓటరు కార్డు వివరాలు తప్పనిసరి కాదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్?రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్?తో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఓటరు కార్డు నంబరు, ఇతర వివరాలు తప్పనిసరిగా కావాలని ఎన్నికల అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సీఈఓ తెలిపారు. కేవలం ఓటరు కార్డు నంబరు, వివరాలు లేవన్న కారణంగా ఓటు నమోదు కోసం గ్రాడ్యుయేట్లు సమర్పించిన ఫారం-18 తిరస్కరించడానికి వీల్లేదని కలెక్టర్లు, ఈఆర్వోలకు స్పష్టతనిస్తూ సీఈఓ సుదర్శన్?రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

**వీరే ఓటరుగా నమోదు చేసుకోవాలి**

రాష్ట్రంలోని వరంగల్-ఖమ్మం-నల్గొండతో పాటు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం 2027 మార్చిలో ముగియనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు గత నెల 17న ఓటర్ల జాబితాకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హత పొందాలంటే, పట్టభద్రులు తమ డిగ్రీని పూర్తి చేసి ఈ ఏడాది నవంబర్ 1 నాటికి మూడేళ్లు పూర్తయి ఉండాలి. దీంతో పాటు ముందుగా పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో భాగంగా వారి వివరాలతో 'ఫారం-18'ను నింపాల్సి ఉంటుంది.

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సదుపాయం**

ఓటరు నమోదు కోసం డీఈఓ, ఈఆర్ఓ, ఏఈఆర్ఓ కార్యాలయాల్లో ఫారం-18 పత్రాలు అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులను పోస్ట్ ద్వారా కూడా ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలకు పంపొచ్చు. లేదా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్ http://ceotelangana.nic.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించే సదుపాయం కూడా ఉంది. అయితే, గత పట్టభద్రుల ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నా ఇప్పుడు మళ్లీ ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిందే. ఈ ఓటర్ల నమోదు ప్రక్రియ నవంబర్ 6 వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారులు ప్రకటించారు.

**గెలుపే లక్ష్యంగా పార్టీల కసరత్తులు**

తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ప్రకటించింది. నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గం నుంచి రాంరెడ్డి సర్వోత్తమ్?రెడ్డిని, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గం నుంచి సామ రామ్మోహన్?రెడ్డిని బరిలోకి దించాలని నిర్ణయించింది. ఇప్పటికే వీరు తమ నియోజకవర్గాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పాటు, ఓటర్ల నమోదు ప్రక్రియను కూడా పర్యవేక్షిస్తున్నారు. తాజాగా పలు ప్రాంతాలకు ఇన్?ఛార్జ్?లను సైతం నియమించారు. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దాదాపు 70కి పైగా అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలను ప్రతిబింబించే ఈ ఎమ్మెల్సీ స్థానాల ఫలితాలను రాబోయే శాసనసభ ఎన్నికలకు ముందు వీటిని సెమీ ఫైనల్?గా భావిస్తోంది. ఇందులో భాగంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

-మొదటిపేజీ తరువాయి

మరికొందరికి తొలిసారిగా గవర్నర్ పదవులు కేటాయించారు. తాజా నిర్ణయం ప్రకారం సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ మాథూర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించారు. కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు తమిళనాడు బాధ్యతలు అప్పగించారు. ఝార్ఖండ్‌కు చెందిన సీనియర్ నాయకుడు బ్రజ్ మోహన్ రామ్‌ను ఒడిశా గవర్నర్‌గా నియమించారు. డాక్టర్ సుధా యాదవ్‌కు కర్ణాటక గవర్నర్ బాధ్యతలు అప్పగించగా, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్‌ను ఉత్తరాఖండ్ గవర్నర్‌గా నియమించారు. దుష్యంత్ గౌతమ్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్**

గవర్నర్ల నియామకాల్లో ప్రధాన మార్పుగా కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సిక్కిం గవర్నర్‌గా పనిచేస్తున్న ఓం ప్రకాశ్ మాథూర్‌ను కేరళకు నియమించారు. దీంతో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.

**కొత్తగా నలుగురికి అవకాశం**

ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు బ్రజ్ మోహన్ రామ్, డాక్టర్ సుధా యాదవ్, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్, దుష్యంత్ గౌతమ్‌లను నియమించారు. ఈ నియామకాలతో ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవులకు కొత్త వ్యక్తులు బాధ్యతలు చేపట్టనున్నారు. గవర్నర్లు రాష్ట్రాల్లో రాజ్యాంగ పరిరక్షణ, శాసనసభ సమావేశాలకు సంబంధించిన రాజ్యాంగపరమైన విధులు, ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సందర్భోచిత బాధ్యతలు నిర్వహిస్తారు.

**బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అమలు**

రాష్ట్రపతి భవన్ ప్రకటన ప్రకారం ఈ నియామకాలు సంబంధిత వ్యక్తులు తమ కొత్త పదవుల బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. కొత్త గవర్నర్లు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వహించనున్నారు. ఆరు రాష్ట్రాలకు సంబంధించి చేపట్టిన ఈ నియామకాలు, బదిలీలు దేశవ్యాప్తంగా రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**కొత్త గవర్నర్ల జాబితా**

కేరళ -- ఓం ప్రకాశ్ మాథూర్
తమిళనాడు -- రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్
ఒడిశా -- బ్రజ్ మోహన్ రామ్
కర్ణాటక -- డాక్టర్ సుధా యాదవ్
ఉత్తరాఖండ్ -- డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్
సిక్కిం -- దుష్యంత్ గౌతమ్

## దిల్లీ వదిలి వెళ్లొద్దు..

**దిల్లీ:** తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తాము తదుపరి సమాచారం ఇచ్చేంత వరకు దిల్లీని విడిచి వెళ్లవద్దని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలు, కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) నిర్ణయాలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తదితర అంశాలపై ఇండియా కూటమి చేపడుతున్న ఆందోళనల్లో కాంగ్రెస్ నేతలు చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు దిల్లీలోనే అందుబాటులో ఉండాలని పార్టీ నాయకత్వం సూచించినట్లు సమాచారం.

దిల్లీకి భారీగా తరలివెళ్లిన నేతలు

ఇండియా కూటమి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు మద్దతుగా ఆదివారం సాయంత్రం తెలంగాణ కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో దిల్లీకి చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు హస్తినకు వెళ్లారు. ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై ప్రతిపక్షాలు తమ నిరసనను మరింత ఉధృతం చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర నేతల భాగస్వామ్యం ప్రాధాన్యం సంతరించుకుంది.

పోరాటం మరికొన్ని రోజులు

ఇండియా కూటమి చేపడుతున్న నిరసనలు, ర్యాలీలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్న నేపథ్యంలో తెలంగాణ నేతలు మధ్యలోనే తిరిగి రాష్ట్రానికి రావద్దని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచించినట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్ఠానం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు దిల్లీలోనే ఉండాలని స్పష్టం చేసినట్లు సమాచారం. నిరసన కార్యక్రమాల్లో సమన్వయంతో

# ఆదివాసీలకి ఆరోగ్య కరమైన త్రాగునీటి కల్పనే ధ్యేయం






**ప్రతీ పల్లెకు రక్షిత త్రాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తా**

**ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**రంపచోడవరం, అక్టోబర్ 12 ( మీ వార్త ప్రతినిధి ):** ఆదివాసీ గ్రామాలకు ఆరోగ్య కరమైన త్రాగునీరు అందించే క్రమంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి స్పష్టం చేశారు. రంప చోడవరం మండలం లోని పలు గ్రామాల్లో ఆమె మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ సౌజన్యంలో సోమవారం రక్షిత త్రాగునీటి సరఫరా పథకాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ గిరిజన గ్రామానికి రక్షిత త్రాగునీరు అందించే క్రమంలో ప్రాధాన్యత ప్రకారం పనులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వారి ఆరోగ్యంకోసం స్వచ్ఛమైన మంచినీరు అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రతీ గ్రామానికి జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో రక్షిత త్రాగునీటి సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. దీనిలో భాగంగా మండలంలోని పెద్ద గెద్దాడ గ్రామంలో రూ; 29.40లక్షల వ్యయంతో చేపట్టే పనులకు భూమిపూజ చేశారు. అలాగే చిన్న గెద్దాడ గ్రామంలో రూ; 24.10లక్షల వ్యయంతో మరియు చెరువూరు గ్రామంలో రూ;19.30 లక్షలు, ఐ. పోలవరం గ్రామం లో రూ;28.40 లక్షల రూపాయలు వ్యయంతో, తాటివాడ గ్రామంలో రూ;35.10 లక్షల రూపాయలు నిధులు వ్యయంతో వెరసి రూ:136.3 కోట్ల వ్యయంతో రక్షిత త్రాగునీటి సరఫరా పథకాలకు భూమిపూజ చేశారు.

ప్రతీ గిరిజన గ్రామానికి సురక్షితమైన త్రాగునీరు అందించే క్రమంలో ఎలాంటి రాజీ లేకుండా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన , పూర్తి నాణ్యతతో పనులు వేగవంతం చేయాలి రక్షిత త్రాగునీటి సరఫరా పథకాలకు చెందిన నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి నాణ్యత ప్రమాణాలతో చేయాలని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మండలంలో సోమవారం నిర్వహించిన జల్ జీవన్ మిషన్ పనుల ద్వారా చేపట్టే రక్షిత మంచి నీటి ట్యాంకుల నిర్మాణ పనులను వేగంవంతం చేయాలన్నారు.అంతర్గత పైపులైన్లు కూడా సక్రమంగా చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ఆయా పనులను గుత్తేదారులు పూర్తిచేసి ఇవ్వాలన్నారు. ఆయా నిర్మాణ పనులను స్థానిక కూటమి నేతలు, పర్యవేక్షణ సిబ్బంది దగ్గరుండి పూర్తి నాణ్యతతో చేయించుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి రాజీలేకుండా కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు లేకుండా పనులు చేయాలన్నారు. ఎక్కడైన నిర్లక్ష్యం, నాసిరకం కనబడితే గుత్తేదారులపై, పర్యవేక్షణ శాఖ సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు.

ప్రజా సమస్యల పరిష్కా ర చర్యల్లో ముందుకు సాగుతున్నాం నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజాసేవ అందించే క్రమంలో ఎలాంటి రాజీలేకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు. రంప చోడవరం మండలంలో పర్యటించిన ఆమెకు స్థానికులు పలు సమస్యలపై విన్నవించారు. ఆయా సమస్యలు విన్న ఆమె సంబంధిత యంత్రాంగానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . స్పందించిన స్థానికులు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు మా గ్రామాలకు రక్షిత నీటి కష్టాలు ఉండేవని వాటిని గట్టెంకించిన ఆమెకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా స్థానిక నాయక్వానికి తెలియజేయాలన్నారు. తరువాత నా దృష్టిలో పెడితే తక్షత చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీతపల్లి దేవస్థానం గడి బాపనమ్మ తల్లి ధార్మిక మండలి చైర్మన్ కారం బాపన్న దొర, బీజేపీ జిల్లా అధ్యక్షులు వీకా బుల్లికొండలు దొర, సీతపల్లి దేవస్థానం గడి బాపనమ్మ తల్లి ధార్మిక మండలి సభ్యులు సిద్దా వెంకన్న దొర, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, నియోజక వర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర అనే బాబి, క్లస్టర్ ఇంచార్జ్ కారం సింహాచలం,స్టేట్ మైనరిటీ డైరెక్టర్ షేక్ శుభన్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోసు నాగన్న దొర, మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి, మాజీ ఎంపీటీసీ కారం శేషయమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, సాధల సత్య, జనసేన వీర మహిళ పండా వరలక్ష్మి,సురేశ్, అప్పారావు అన్నిక, కాకర అబ్బులు, రాజారావు,రామాయమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరి, గ్రామీణ నీటిపారుదల శాఖ జె ఈ సురేష్ కూటమి నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు**

**తాగు, సాగు నీటి ఎద్దడి త లెత్తకుండా ముందస్తు ప్రణా ళికలు**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ :** ఎల్ నినో వాతావరణం పరి స్థితులను అధిగమించేందు కు రైతులు అధైర్యపడ కుం డా ముందస్తు జాగ్రత్తలు పా టించాలని, రైతులకు ప్రభు త్వం అండగా ఉంటుందనీ వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు అన్నా రు. రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎ ల్-నినో ప్రభావం, సంబంధి త అంశాలపై సోమవారం హైదరాబాద్ నుండి ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి సంజ య్ జాజు, ఉన్నతాధికారు లతో కలిసి వ్యవసాయ శా ఖ మంత్రి వీడియో కాన్ఫరె న్స్ ద్వారా రైతులకు కీలక సూచనలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆది లాబాదు గ్రామీణ మండలం యాపల్ గూడ రైతువేదిక నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులు, రైతులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శా ఖ మంత్రి మాట్లాడుతూ ఎ ల్ నినో ప్రభావంతో జలాశ యాల్లో, చెరువుల్లో నీటి మ ట్టాలు తగ్గే సూచనలు ఉ న్నందున రైతులు అధైర్య ప డకుండా ముందస్తు జాగ్రత్త లు పాటించాలని కోరారు. అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటల కంటే, త క్కువ నీటితో ఎక్కువ దిగు బడి ఇచ్చే ఆరుతడి పంట లు, ప్రత్యామ్నాయ పంట లు (వరికి బదులుగా ఆయి ల్ పామ్, పత్తి, మినుము లు, పెసర్లు, వేరుశనగ, కం దులు వంటి పంటలు) సా గు చేయడం శ్రేయస్కరమని స్పష్టం చేశారు. బోరుబావు లు, బావుల కింద మాత్రమే ఆధారపడి ఎక్కువగా వరి సాగు చేసే రైతులు నీటి ల భ్యతను అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవాలని సూ చించారు. రైతులకు అవస రమైన ప్రత్యామ్నాయ పంట ల విత్తనాలు, రుణాలు, డ్రి ప్ పరికరాలను ప్రాధాన్యతా క్రమంలో సిద్ధంగా ఉంచాల ని వ్యవసాయాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశా రు. గ్రామ స్థాయిలో రైతుల కు అవగాహన సదస్సులు నిర్వహించి, వాతావరణ స లహాలకు అనుగుణంగా సా గు చేపట్టేలా ప్రోత్సహించా లని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని వేళలా రైతులకు అం డగా ఉంటుందని, అధికారు ల సూచనలు పాటిస్తూ నీటి కొరత ముప్పు నుంచి పంట లను కాపాడుకోవాలని కోరా రు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఎల్ నినో పరి స్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచర ణ ప్రణాళికను సిద్ధం చేసిం దని తెలిపారు. మండలాల వారీగా నీటి లభ్యత, వాతా వరణ వివరాలను వ్యవ సా య విస్తరణ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రై తులకు తెలియజేస్తామని వెల్లడించారు. అంతేకాకుం డా, బిందు, తుంపర సేద్యం వంటి ఆధునిక నీటి యాజ మాన్య పద్ధతులను విని యోగించి ప్రతీ నీటి బొట్టు ను సమర్థవంతంగా వాడు కోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తాగు, సాగు నీటి ఎద్దడి త లెత్తకుండా ముందస్తు ప్రణా ళికలతో పటిష్ట చర్యలు తీ సుకుంటున్నామని భరోసా కల్పించారు. రైతులు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని, వ్యవసాయాధి కా రుల సలహాలతో నీటి లభ్య తను బట్టి ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూచించా రు. జిల్లా యంత్రాంగం రైతు ల వెంటే ఉంటుందని, ప్రతి రైతుకు అవసరమైన సాంకే తిక సహకారం, సలహాలు అందించేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జి ల్లా ఉద్యాన అధికారి గుడి మళ్ల సందీప్ కుమార్, మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరం చు శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ చైర్మ న్ గిమ్మ సంతోష్ రావు, పం చాయతీ అధికారి రమేష్, మండల అగ్రికల్చర్ అధికారి నాగేష్ రెడ్డి, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థ లు, ఇతర అధికారులు, సి బ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## వెస్ట్ బైపాస్‌లో కారు దగ్ధం..నలుగురు సజీవ దహనం

**విజయవాడ** విజయవాడ వెస్ట్ బైపాస్ రోడ్డులో ఘోర ప్రమాదం జరిగింది, ఒక ఈవీ కారు డివైడర్ను ఢీకొని పూర్తిగా తగలబడిపోయింది. కారులో మంటలు చెలరేగి నలుగురు సజీవదహనం అయ్యారు. వారంతా స్పాట్లోనే దుర్మరణం పాలయ్యారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తి పరిస్థితి విషమంగా వుంది. వీరంతా నంబూరులో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతులు నున్న, నంబూరు వాసులుగా గుర్తించారు. మృతుల్లో నున్నకు చెందిన కొమ్మారెడ్డి రాందేవ్ (39), ఆయన తల్లి అరుణ వున్నారు. మృతుల్లో మరో చిన్నారితో పాటు నంబూరుకు చెందిన తిగురు విజయ ను గుర్తించారు. క్షతగాత్రుడిని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరవుతున్నారు. పోలీసులు సమాచారం అందుకుని సహాయక చర్యలు

# సంపాదకీయం

## జ్ఞానేశ్ ఇష్యూలో కాక్రోచ్‌లకు కాంగ్రెస్ షాక్

కాక్రోచ్ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్‌ను కాపాడుకునేందుకు రాహుల్ వేస్తున్న ఎత్తుగడలు ప్రస్తుతానికి తిరుగులేని ఫలితాలనిస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీ ఉద్యమం సందర్భంగా జంతర్ మంతర్ వద్ద బైఠాయించి, ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైన కాక్రోచ్ జనతా పార్టీ విపక్ష స్పేస్‌లో అప్పట్లో భారీ మైలేజీని కొల్లగొట్టింది. విద్యార్థి, యువజన ఉద్యమాలను తమ ఖాతాలో వేసుకుంటూ ఆ పార్టీ సృష్టించిన ప్రభంజనం కాంగ్రెస్ ఉనికికే సవాలుగా నిలిచింది. సరిగ్గా అదే అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న హస్తం పార్టీ అగ్రనాయకత్వం.. కేంద్ర ఎన్నికల సంఘం వివాదంలో ఆ తప్పు మళ్లీ జరగకూడదని పక్కా వ్యూహంతో బరిలోకి దిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను టార్గెట్ చేస్తూ కాక్రోచ్‌లు మొదలుపెట్టిన నిరసన స్వరాన్ని కాంగ్రెస్ తెలివిగా తన అధీనంలోకి తీసుకుంది.ప్రస్తుతం జాతీయ మీడియాలోనూ, సోషల్ మీడియా ట్రెండ్స్‌లోనూ కేవలం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల గురించే చర్చ సాగుతోంది. ఆకాశవాణి భవన్ ఆవరణలో 9 గంటల పాటు చెట్టు కింద బైఠాయించడం, జంతర్ మంతర్ వద్ద ప్రియాంక గాంధీ నడిరోడ్డుపై పడుకుని నిరసన తెలపడం, రాహుల్ గాంధీ ఎఫ్ఐఆర్‌లు నా మెడల్స్ అంటూ దూకుడుగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం వంటి పరిణామాలు కాక్రోచ్ పార్టీ పిలుపునిచ్చిన ఆందోళనలను పూర్తిగా నీరుగార్చాయి. కేవలం నిరసనలకే పరిమితం కాకుండా.. రోజూ ఏపీలోని పార్లమెంట్ సభ్యుల నుంచి మొదలుకొని అగ్రనేతల వరకు ఎవరు ఎప్పుడు రోడ్డెక్కాలి, ఎక్కడ డిటెన్షన్ కావాలనే పక్కా డైలీ షెడ్యూల్‌ను కాంగ్రెస్ ముందే సిద్ధం చేసుకుని నడిపిస్తోంది. ఫలితంగా, ఉద్యమ పార్టీగా పేరున్న కాక్రోచ్‌ల నిరసనలకు మీడియాలో కనీస ప్రాధాన్యత కూడా దక్కని పరిస్థితి తలెత్తింది.ధర్మేంద్ర ప్రధాన్ వ్యవహారంలో ఆ ఘనత మొత్తం కాక్రోచ్‌ల ఖాతాలోకి వెళ్లిపోవడంతో చేతులు కాలిన కాంగ్రెస్.. జ్ఞానేశ్ కుమార్ ఇష్యూలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా సీఈసీ రాజీనామా చేయడమో లేక కేంద్రం దిగిరావడమో జరిగితే.. ఆ విజయం కేవలం కాంగ్రెస్ పార్టీ , ఇండియా కూటమి పోరాటం వల్లే సాధ్యమైందనే నేరేటివ్‌ను ప్రజల్లో బలంగా నాటడమే రాహుల్ టీమ్ అసలు లక్ష్యం. సీఈసీ అంశంపై తాము రోడ్లపైకి వచ్చి అరెస్టులు కావడం ద్వారా.. కాక్రోచ్ పార్టీని కేవలం అండర్‌గ్రౌండ్ కార్యకర్తల స్థాయికే పరిమితం చేసి, తామే అసలైన ప్రజాస్వామ్య పోరాట శక్తులమని దేశానికి చాటడంలో కాంగ్రెస్ వ్యూహం ముందడుగు వేసింది.ఈ ఆధిపత్య పోరులో కాక్రోచ్‌లు అంత సులభంగా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. అక్టోబర్ 10న జంతర్ మంతర్‌ను భారీ ఎత్తున ముట్టడిస్తామని వారు ఇప్పటికే గడువు విధించి, తమ శ్రేణులను ఢిల్లీకి తరలించే సన్నాహాల్లో ఉన్నారు. కానీ, ఆ ముట్టడి రోజున కూడా కాంగ్రెస్ ఊరికే కూర్చునే అవకాశం కనిపించడం లేదు. అప్పటికే పార్లమెంట్ సభ్యులు, కూటమి సీనియర్ నేతలతో కలిసి మరింత పెద్దఎత్తున ప్రత్యక్ష నిరసనలను హోరెత్తించి, కాక్రోచ్‌ల కార్యక్రమాన్ని పూర్తిగా హైజాక్ చేయడానికి కాంగ్రెస్ గ్రౌండ్‌వర్క్ సిద్ధం చేస్తోంది. బీజేపీతో నేరుగా తలపడటంతో పాటు.. విపక్ష స్థానాన్ని ఆక్రమించాలనుకుంటున్న కాక్రోచ్‌లను వెనక్కి నెట్టి, తనే ఏకైక ప్రత్యామ్నాయ శక్తి అని నిరూపించుకోవడమే కాంగ్రెస్ అసలు రాజకీయ పోరాటంగా మారిం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేతో పాటు ముఖ్య నేతలు సౌరభ్ దాస్, అశుతోష్ రాంకాలను కోర్టు విడుదల చేసింది. శనివారం విమానం దిగగానే విమానాశ్రయం నుంచే వారిని ముందస్తుగా కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, ఆదివారం ఉదయం ఢిల్లీ క్యాంట్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఏడాది పాటు దేశంలో ఎలాంటి శాంతిభద్రతల విఘాతానికి లేదా శాంతిభంగానికి పాల్పడకూడదనే కఠిన షరతుపై రూ.50,000 ముందస్తు బెయిల్ బాండ్‌తో కోర్టు వారికి ఉపశమనం కల్పించింది.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సిజెపి ఈ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని భావించినప్పటికీ, పోలీసులు విమానాశ్రయంలోనే దిప్కే బృందాన్ని అదుపులోకి తీసుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. విమానం లోపలికే వచ్చి పోలీసులు తమను అరెస్టు చేస్తున్న దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దిప్కే, ఇది అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు.జంతర్ మంతర్ వద్ద జనం గుమిగూడకుండా నగరవ్యాప్తంగా భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసిన ఢిల్లీ పోలీసులు, నిరసనకారులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. శనివారం నాటి ఆందోళనల్లో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు సుమారు 3,000 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని అర్ధరాత్రి వేళ విడుదల చేశారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీని కూడా శనివారం రాత్రి పొద్దుపోయాక పోలీసులు విడుదల చేశారు.సిజెపి అగ్రనేతలు విడుదలైనప్పటికీ, ఢిల్లీ వ్యాప్తంగా ఇంకా పోలీసుల పహారా కొనసాగుతోంది. రాజధానిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండటానికి ముందుజాగ్రత్త చర్యలు కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని విమర్శిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు తమ పోరాటాన్ని చట్టబద్ధంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



# డ్యాన్స్ షో ఆఫర్ వస్తే అనుపమ పరమేశ్వరన్ షాకయ్యిందట.. ఎందుకో తెలుసా.. ?

రింగురింగుల జుట్టుతో కుర్రకారు మనసులో చెరగని ముద్రవేసుకుంది కేరళ చిన్నది అనుపమ పరమేశ్వరన్. మలయాళంతోపాటు తెలుగు, తమిళ భాషల్లో స్టార్ యాక్టర్లతో కలిసి నటిస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఈ బ్యూటీని ఒక ఆఫర్ సర్‌ప్రైజ్ చేసిందట. ఇంతకీ ఏ సినిమానో అనుకుంటున్నారా..? కాదండి.. అనుపమకు ఓ పాపులర్ డ్యాన్స్ రియాలిటీ షో నుంచి ఆఫర్ వచ్చింది. తెలుగు రియాలిటీ డ్యాన్స్ షో 'ఢీ' నయా సీజన్‌కు జడ్జిగా చేయాలని ఆఫర్ రావడంతో షాకయ్యానని చెప్పింది అనుపమ. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో అనుపమ మాట్లాడుతూ.. సినిమాలకు అతీతంగా కొత్త అవకాశాలను అన్వేషించడం తనకు ఇష్టమని చెప్పింది. సినిమాలో తన మార్క్ చూపించిన తర్వాత షార్ట్ ఫిల్మ్, మ్యూజిక్ వీడియోల్లో నటించే అవకాశాలు వచ్చాయని... ఢీ షోకు జడ్జిగా చేయాలనే ఆఫర్ వస్తుందని తానెప్పుడు ఊహించలేదని, డిఫరెంట్ ఫార్మాట్లలో ప్రయోగాలు చేయడాన్ని ఎంజాయ్ చేయడం వల్ల తాను షో చేసేందుకు ఒప్పుకున్నానని చెప్పుకొచ్చింది. ఎప్పుడైనా కొంతగా ప్రయత్నించే ఆసక్తికరమైన అవకాశాలు వస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంది అనుపమ. డ్యాన్స్ షోకు జడ్జిగా చేయాలని అనుపమ నిర్ణయించుకోవడం కొత్త అనుభవాలను ఆవిష్కరించుకోవాలనే తన తపనను ప్రతిబింబిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా ప్రేక్షకుల దగ్గర అనుపమ ఎలాంటి మార్కులు కొట్టేస్తుందనేది చూడాలి.



# 'మండాడి' తర్వాత సుహాస్ కొత్త సినిమా ఇదే

మండాడితో మంచి విజయాన్ని అందుకున్న సుహాస్ మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. సుహాస్ ప్రధాన పాత్రలో, రాజేంద్ర బాల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. సంజనా కృష్ణమూర్తి కథానాయిక. కార్తికేయన్ సంతానం, వార్తికా జైన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్‌ని 'హైడ్ అండ్ సిల్క్'గా ఖరారు చేసింది చిత్రబృందం. ఈ మేరకు సోషల్ మీడిమాలో టైటిల్ ప్రోమోను విడుదల చేసింది. సుహాస్-సంజన ప్రేమ చిగురించిందని తెలుపుతూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సినిమాలో సుహాస్ సరసన సంజన కృష్ణమూర్తి హీరోయిన్‌గా నటిస్తున్నారు. తనికెళ్ల భరణి, నందు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాతోనే రాజేంద్ర బాల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తెలుగు, తమిళ భాషల్లో త్వరలోనే విడుదల కానుంది.

# ట్వీట్‌తో క్లారిటీ

అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో 'రాకా' చేస్తున్నాడు. దీని తర్వాత లెక్క ప్రకారం లోకేశ్ కనగరాజ్‌తో కలిసి మూవీ చేయాలి. చాన్నాళ్ల క్రితమే ఈ ప్రాజెక్ట్ గురించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంట్ వీడియోని కూడా రిలీజ్ చేశారు. అప్పటినుంచి టీమ్ సైలెంట్ అయిపోయేసరికి మూవీ ఆగిపోయిందని పుకార్లు షికారు చేశాయి. గత కొన్నిరోజుల నుంచి ఈ వార్తలు తెగ వైరల్ అయ్యాయి. దీంతో అంతా ఇది నిజమేనేమో అనుకుంటున్నారు. ఇలాంటి టైంలో ఒక్క ఫొటోతో లోకేశ్ క్లారిటీ ఇచ్చేశాడు. 'ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ త్వరలోనే' అని ట్వీట్ చేసిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్.. బన్నీతో కలిసి మాట్లాడుతున్న లేటెస్ట్ ఫొటోని పోస్ట్ చేశాడు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై వార్తలన్నీ రూమర్స్ అని తేలిపోయాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి షూటింగ్ మొదలయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇతర వివరాలు ఏంటనేది టీమ్ నుంచి ప్రకటన రావాల్సి ఉంది.



# మైత్రీ ఇన్ లవ్.. హీరోయిన్‌గా సడన్ సర్‌ప్రైజ్

ఒకప్పుడు హీరోగా ఎన్నో సినిమాలు చేసి ప్రస్తుతం సహాయ నటుడు, విలన్ పాత్రలు చేస్తున్న శ్రీకాంత్.. తన వారసుల్ని ఒక్కొక్కరిగా ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నాడు. ఇప్పటికే కొడుకు రోషన్.. హీరోగా మూడు మూవీస్ చేశాడు. 'ఏమో ఏమో ఇది' అని ఓ చిత్రం చేస్తున్నాడు. మరోవైపు శ్రీకాంత్ కూతురు మేధ కూడా హీరోయిన్ అయిపోయింది. ఈ మేరకు ప్రకటన చేశారు.మైత్రీ మూవీస్ నిర్మాణ సంస్థ తీస్తున్న ఓ ప్రేమకథా సినిమాతో మేధా.. హీరోయిన్‌గా పరిచయమవుతోంది. జై జాస్తి అనే కుర్రాడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇతడు గతంలో 'రాజమండ్రి రోజ్ మిల్క్' అనే మూవీ చేశాడు గానీ అది రిలీజ్ కాలేదు. ఇప్పుడు వీళ్లిద్దరూ రొమాంటిక్‌గా ఉన్న ఓ పోస్టర్ రిలీజ్ చేసి త్వరలో ఇతర వివరాలు వెల్లడించనున్నట్లు చెప్పారు. '30 వెడ్స్ 21' అనే యూట్యూబ్ సిరీస్ తీసిన పృథ్వీ వానం ఈ సినిమాకు దర్శకుడు కాగా 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ తీసిన దర్శకుడు మహేశ్ బాబు.. ఈ చిత్రానికి స్టోరీ అందించాడు. శ్రీకాంత్ ఫ్యామిలీలో శ్రీకాంత్ హీరో కాగా ఇతడి భార్య ఊహ కూడా గతంలో హీరోయిన్‌గా చేసింది. ఇప్పుడు వారసుల్ని కూడా ఈ జంట.. ఇండస్ట్రీలోకి తీసుకొస్తున్నారు.




# సర్దార్ డైరెక్టర్‌తో యశ్ సినిమా.. క్రేజీ టాక్ నిజమయ్యేనా..?

కార్తీ హీరోగా నటించిన సర్దార్ సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ డైరెక్టర్ పీఎస్ మిత్రన్. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన సీక్వెల్ ప్రాజెక్ట్ సర్దార్ 2 మాత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. తాజాగా ఈ తమిళ దర్శకుడికి సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. పీఎస్ మిత్రన్ ఇండియానా జోన్స్ ఫ్రాంచైజీ స్ఫూర్తిగా ఓ ఎక్సయిటింగ్ అడ్వెంచరస్ ఫిల్మ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఇందులో కన్నడ స్టార్ యాక్టర్ యశ్ హీరోగా కనిపించబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పీఎస్ మిత్రన్ యశ్ కథ వినిపించగా.. సినిమా ఐడియా యశ్‌కు బాగా నచ్చిందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో యశ్ చాలా కొత్త గెటప్‌లో కనిపించబోతున్నాడట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ ఇద్దరి కాంబో సెట్స్‌పైకి వెళ్లడం పక్కా అని తెలుస్తోండగా.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యశ్ ప్రస్తుతం నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న రామాయణ సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో రావణుడిగా కనిపించబోతున్నాడు యశ్. దీంతోపాటు యశ్ ప్రస్తుతమున్న ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ పూర్తి చేసిన తర్వాత పీఎస్ మిత్రన్ ప్రాజెక్టు ముందుకు కదలనుందనే చర్చ నడుస్తోంది. మరి యశ్-పీఎస్ మిత్రన్ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పైకి రావాలంటే ఎన్నాళ్లు వేచి ఉండాలో మరి.



